# పీపుల్స్ మినిస్టర్...మీల్స్ ఆన్ జర్నీ...



నాకు జన్మనిచ్చింది మా అమ్మ...
కానీ.. జనం కోసమే నా జన్మ..
జనం కోసం బ్రతకాలనుకున్నప్పుడు...
నేను తినే ఆ నాలుగు మెతుకులు ...
ఇంట్లో కుటుంబ సభ్యులతోనే కలిసి తినాలనేమీ లేదు....
అది గుడిలో కావచ్చు.. బడిలో కావచ్చు...
నన్ను గమ్యస్థానానికి చేర్చే నా ప్రచార వాహనమే కావచ్చు....
నా లక్ష్యం ఒక్కటే.. ప్రజా సేవ..
నా ఆశయం ఒక్కటే.. అదే.. జనహితం....

(రోజూ ఎన్నికల ప్రచార కార్యక్రమాలతో తీరిక లేక శుక్రవారం రాత్రి.. పాత సూర్యాపేటలో పొద్దు పోయాక.. కారులోనే భోజనం చేస్తున్న సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి)

**సూర్యాపేట నవంబర్ 24 మనం ప్రతినిధిః**




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 25 | నవంబర్ | 2023 | పేజీలు:11


# తెర ముందు జై... తెర వెనుక నై...?



- 5 రోజుల ముందుగానే పార్టీ శ్రేణలతో నజరనాలు
- ఓటర్ల మద్దతు కూడగొట్టే పనిలో బిజీబిజీ
- ఆకర్షించే పనిలో ప్రధాన పార్టీల అభ్యర్థులు
- అసమ్మతి నాయకులను బుజ్జగించే పనిలో నేతలకు తలనొప్పి
- రెండు రోజుల పోల్ మేనేజ్‌మెంట్ కీలకం కానుందా....?

**సూర్యాపేట నవంబర్ 24 మనం ప్రతినిధిః** శాసన సభ ఎన్నికల ప్రచారానికి మరో మూడురోజులు గడువు ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు పల్లెలు, పట్టణాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.... ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ఆయా పార్టీల అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రచారం చుట్టి వస్తున్నారు.... అయితే ప్రధాన పార్టీలలో కొనసాగుతున్న కొందరు నాయకులు మాత్రం..... తమ పార్టీలో తెర ముందు జై...... తెర వెనుక నై అనే చందంగా ప్రవర్తిస్తుండటం బరిలో నిలిచే ఆయా అభ్యర్థులకు వీరి తీరు తలనొప్పిగా మారింది.....ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి దాపురించింది..... వీరిని గుర్తించేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులకు కత్తిమీద సాములా తయారైంది..... ప్రధాన పార్టీల నేతలు **మిగతా 2లో...**



# దండు మైసమ్మ తల్లి సాక్షిగా చెబుతున్నా..
# సూర్యాపేటను దేశంలోనే నెంబర్ వన్ చేస్తా

- 30 ఏళ్లు అభివృద్ధి పట్టని దామోదర్ రెడ్డి ఒక్కసారి అంటూ ఓటు అడగడం హాస్యాస్పదం
- ఉరికేనాడే ఏమీ చేయలేని పులి ముసలి వయసులో చేసేదేం లేదు
- ఆశీర్వదించండి... అభివృద్ధిని కొనసాగిస్తా
- ఆత్మకూర్ ఎస్ మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రచారం





**సూర్యాపేట నవంబర్ 24 మనం ప్రతినిధిః**
కాంగ్రెస్ పాలనలో కరెంటు వస్తే నే వార్త అయితే.. బిఆర్ఎస్ పాలనలో కరెంటు పోతేనే వార్త అని రాష్ట్ర మంత్రి ,సూర్యాపేట బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో ప్రత్యర్థులకు అందనంతగా ప్రచారంలో దూసుకుపోతున్న జగదీష్ రెడ్డి ఆత్మకూరు ఎస్ మండలంలోని పాత సూర్యాపేట, నెమ్మికల్, కందగట్ల, గట్టికల్, బోరింగ్ తండా, పాతర్లపాడు, ఇస్తాల పురం, ముకుడు దేవులపల్లి, తోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మంత్రి మాట్లాడుతూ మన తలరాతను నిర్ణయించే ఓటు విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని అన్నారు. 2014 ముందు అగమ్య గోచరంగా ఉన్న సూర్యాపేటలో ఎవరికి వేసిన ఓటుతో ఏం జరిగిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. 2014కు ముందు దామోదర్‌రెడ్డి పాలనలో కరెంట్ ఉంటే వార్త **మిగతా 2లో...**

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే నీతిమంతమైన పాలన

- ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- కెసిఆర్‌ని గద్దె దింపాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి
- బిజెపిని, బీఆర్ఎస్‌ని ప్రజలు నమ్మడం లేదు
- కెసిఆర్ సర్కార్ డొక్కు అంబాసిడర్ కారు
- మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యుడు, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జై రామ్ రమేష్



**మునుగొడు నవంబర్ 24 (మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజున ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి రాజ్యసభ సభ్యుడు, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జై రామ్ రమేష్‌కు స్వాగతం పలికారు.ఎమ్మెల్యే అభ్యర్థి **మిగతా 2లో...**

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



**భువనగిరి, నవంబర్ 24 (మనం న్యూస్):** పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి వెన్నెల కాలేజీలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనితో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని **మిగతా 2లో...**

c
m
y
k

## పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు చేయవలసిన విధులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణపై సరైన అవగాహన ఉండాలని, పోలింగ్ నిర్వహణ ప్రధాన బాధ్యత పిసైడింగ్ ఆఫీసర్లదని, నిబంధనల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ విధులు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో చెక్ లిస్ట ప్రకారం కవర్స్, ఫామ్స్, మెటీరియల్, ఈవిఎం యంత్రాల సీల్ ట్యాగ్స్, వివిప్యాట్ లో పేపర్ లోడ్, అడ్రస్ ట్యాగ్స్ మొదలైనవి సరిచూసుకోవాలని, పోలింగ్ టీముతో కలిసి సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తరువాత పరిసరాల పట్ల అవగాహన పరచుకోవాలని తెలిపారు. ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పోలింగ్ నింబంధనలను తెలియపరచాలని, ఉదయం పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగుకు హాజరయ్యేలా పోలింగ్ ఏజెంట్లకు తెలియపరచాలని తెలిపారు. పోలింగ్ అధికారులకు విధులు అలాట్ చేయాలని, మెటీరియల్ ను పోలింగ్ కేంద్రంలో సిద్ధపరచుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం క్లియర్ చేసి ఈవిఎం యంత్రాలకు సీల్ వేసి పోలింగుకు సిద్ధం కావాలని, పోలింగ్ అధికారుల సమన్వయ భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణలో నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఒక అభ్యర్థికి ఒక ఏజెంటును మాత్రమే అనుమతించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమమళి ననుసరించి పోలింగ్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు, ప్రచార సామాగ్రి వినియోగించకుండా చూసుకోవాలని, సంబంధిత ఫారాలు పూర్తి చేయాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీలో పోలింగ్ సరళిని నమోదు చేయాలని, ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ శాతాన్ని సెక్టార్ ఆఫీసర్లకు తెలియచేయాలని, ఓటింగ్ పూర్తిస్థాయి అయిన తరువాత ఏజెంట్ల సమక్షంలో సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల మెటిరియల్ ను రిసెప్షన్ సెంటర్లో తిరిగి చెక్ లిస్ట్ ప్రకారం అప్పగించాలని తెలిపారు.

## 26 నుండి 04 వరకు వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు

**సూర్యాపేట టౌన్ నవంబర్ 24 మనం న్యూస్:** ఈ నెల 26 నుండి డిసెంబర్ 04 వరకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు సెలవులు కావున రైతులు తమ ఉత్పత్తులను డిసెంబర్ 05 నుండి తీసుకురావాలని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియోద్ధిన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 26 ఆదివారం, 27 కార్తీక పౌర్ణమి/గురునానక్ జయంతి, 28 నుండి 04వ తేదీవరకు కలెక్టర్ ఆదేశానుసారం ఎన్నికల సందర్భంగా సెలవులు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు దీనిని గమనించి డిసెంబర్ 05 మంగళవారం నుండి యదావిధిగా ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు.

## 4 ఏళ్ల బాలుడికి కిడ్నీ శస్త్ర చికిత్స



**సూర్యాపేట టౌన్ నవంబర్ 24 మనం న్యూస్:** తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన అండేం సైదులు కూమారుడు శివాన్స్(04) కు గత కొద్ది రోజులుగా మూత్రంలో మంట, తీవ్రమైన నొప్పిరావడంతో సూర్యాపేట పట్టణ ంలోని హైల్తీపై ఆసుపత్రికి రావడంతో, బాలుడిని పరీక్షించి వైద్యులు మూత్రపిండంలో 15 ఎం ఎం పరిమాణంలో రాయి ఉండటాన్ని గమనించి శస్త్ర చికిత్స చేశారు. ఆపరేషన్ విజయవంతం కావడంతో వైద్యులకు బాలుడిని డిశ్చార్జ్ చేయడం జరిగిందని, హెల్తీపైలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చికిత్స అందించబడుతుందని ఆసుపత్రి చైర్మన్ మతకాల చలపతిరావు గురువారం పేర్కొన్నారు.

# తెర ముందు జై... తెర వెనుక నై...?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే వందమంది ఓటర్లకు ఒకరికి చోప్పున బాధ్యతలను అప్పగించారు..... స్థానిక ప్రజల కష్టాలు ఎదుర్కోంటున్న ఇబ్బందులను తెలుసుకుంటు ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.... పోటీ చేసే అభ్యర్థి పార్టీ కాస్త వెనుకబాటు వ్యతిరేకత ఉన్న చోట ఓటర్లను అనుకూలంగా మార్చుకునేందుకు డబ్బులను సైతం ఖర్చు చేయడానికి సిద్ధమయ్యారు..... ఇంకా ఐదు రోజులు మిగిలి ఉండగానే తమ తమ పార్టీ శ్రేణులతో సామాజిక వర్గాల వారిగా ఓట్లను లెక్కలు వేస్తు, వారి మద్దతును కూడగొట్టేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు గట్ట ప్రయత్నమే చేస్తున్నారు..... ఇప్పటికే కుల సంఘాల వారిగా రాత్రి వేళలలో దావతులు షూరు చేస్తు ఆకర్షించే పనిలో నిమగ్నమయ్యారు..... ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు పొదుపు, ఉపాధిహామి పథకంలో ద్వారా పని చేస్తున్న మహిళ ఓటర్లను తమవైపుకు తిప్పుకునేలా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు..... గ్రామాలలో అర్ధరాత్రి వరకు మందు దావతులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.....

**అసమ్మతి నాయకులను బుజ్జగించే పనిలో నేతలకు తలనొప్పి**

రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలనే లక్ష్యంగా పని చేసుకుంటున్న అభ్యర్థులకు ఆ పార్టీలోని అసమ్మతి నాయకులు తలనొప్పిగా మారారు..... ఇటివల ఇతర పార్టీలకు వలసలు పెరుగుతున్న నేపథ్యంలో తమ పార్టీలోని అసమ్మతి నాయకులను కాపాడుకునేందుకు ప్యాకేజీలను సైతం ఆయా పార్టీలు ముట్టచెబుతున్నట్లు సమాచారం......

**పోల్ మేనేజ్‌మెంట్ అభ్యర్థులకు కీలకం**

ఇన్ని రోజులు చేసిన ప్రచారం ఒక ఎత్తైతే, బరిలో నిలిచే అభ్యర్థులకు పోలింగ్‌కు రెండు రోజుల ముందు చేసే పోల్ మేనేజ్‌మెంట్ అభ్యర్థి విజయంలో కీలకం అవనుంది..... ఇప్పటివరకు సెగ్మెంట్‌ల లో ఎవరికి ఏ మేర ఓటర్ల మద్దతు ఉందో ఎక్కడ వ్యతిరేకత ఏర్పడిందో అందరు ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది.... అయితే వీరందరి లెక్కలు తలకిందలు చేసేలా చివరి రెండు రోజుల వ్యవధిలో నేతల తాయిలాల ప్రభావం ఎంతగానో చూపుతాయని, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తనకు ఓట్లు పడని చోట ఏదో విధంగా ప్రలోభాలకు సైతం తెరలేపే అవకాశం లేకపోలేదని రాజకీయ పండితులు బావిస్తున్నారు.....

# దండు మైసమ్మ తల్లి సాక్షిగా చెబుతున్నా..
# సూర్యాపేటను దేశంలోనే నెంబర్ వన్ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

అయితే నేడు బిఆర్ఎస్ పాలన లో కరెంటు పోతేనే వార్త అన్నారు. 30 ఏళ్ల దామోదర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్న మంత్రి,2014 ,18 లలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చా అన్నారు. ఆనాడు కాంగ్రెస్కు వేసిన ఓట్లు ఆరు కొట్లాటలను 12 కేసులు తెస్తే, రెండుసార్లు కారు గుర్తుకు ఓటు వేస్తే ఆ ఓటు సూర్యాపేటలో జిల్లాను సూర్యాపేట జిల్లాను జిల్లా గా ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీను, పొలాలు జాలు పట్టేలా సాగునీరును, ఇంటింటికి సురక్షిత మంచినీటిని, రైతుబంధు, రైతు బీమా ,24 గంటల కరెంట్, కళ్యాణ లక్ష్మి దళిత బంధు వంటి పథకాలను తీసుకొచ్చిందన్నారు. తాము ఏమి చేసామో, మళ్లీ ఏమీ చేస్తామో చెప్పే దమ్ము దామోదర్ రెడ్డికి ఉందా? అంటూ ప్రశ్నించారు? గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినన్న మంత్రి, సూర్యాపేటను దేశమే ఆశ్చర్యపోయేలా అభివృద్ధి చేస్తానని దండు మైసమ్మ సాక్షిగా శపదం చేశారు. కాంగ్రెస్ అంటే గోస, బీఆర్ఎస్ అంటే భరోసా అన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే రౌడీ రాజ్యం వస్తుందని అన్నారు. ముసలి పులి వెనుక గుంట నక్కలు ప్రజలను దోచుకోవడానికి కాచుకు కూర్చున్నాయన్నారు. 30 ఏళ్లు అభివృద్ధి పట్టని దామోదర్ రెడ్డి ఒక్కసారి అంటూ ఓటు అడగ డం హాస్యాస్పదం అన్నారు. ఉరికేనాడే ఏమీ చేయలేని పులి ముసలి వయసులో చేసేదేం లేదన్నారు. కక్ష్య పూరిత రాజకీయాలు నా ఇంటా వంటా లేవన్నా రు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అన్నారు. బిఆర్ఎస్ పాలనలో రహదారులు, కరెంటు, తాగు, సాగునీరుతొ గ్రామాలు అభివృద్ధిలో దూసుకు పోతున్నాయని అన్నారు. మళ్లీ ఆశీర్వదిస్తే సూర్యాపేట కు ఇండస్ట్రియల్ పార్కు తెచ్చి పదివేల మందికి ఉద్యోగాలు కల్పిస్తా అన్నారు. ఐటీ పరిశ్రమను మూడువేల ఉద్యోగులకు విస్తరిస్తానన్నారు. మూడవసారి గెలిపిస్తే, 400కే గ్యాస్ సిలిండర్, భూమిలేని నిరుపేదలకు ఐదు లక్షల కేసీఆర్ భీమా, రేషన్ బియ్యం ద్వారా సన్న బియ్యం పంపిణీ, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మాణం, సౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతి ఆడపడుచుకు నెలకు 3000 పెన్షన్, రైతు బందు ఎకరానికి 16,000 పెంపు, ఆసరా పెన్షన్ 5000 దివ్యాంగులకు 6000, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు అమలు చేస్తామని తెలిపారు. గడిచిన రెండు మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన బిఆర్ఎస్, ఈ మ్యానుఫ్యాక్షన్ కూడా మాట తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు . 30వ తేదీన కారు గుర్తుకు ఓటెసి ఆశీర్వదించండి... అభివృద్ధిని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి ప్రచారం సందర్భంగా అయ్యా గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిజెపి కార్యకర్తలు, అభివృద్ధికి అండగా నిలబడేందుకు బిఆర్ఎస్ లో చేరగా, గులాబీ కండువాలు కప్పి మంత్రి జగదీష్ రెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే నీతిమంతమైన పాలన

(మొదటి పేజీ తరువాయి)

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జయరామ్ రమేష్ గారికి నాకు అభినవభావ సంబంధం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పరిపాలన కొనసాగుతుంది.కెసిఆర్ ఎనిమిదవ నిజాం లాగా వ్యవహరిస్తున్నాడు నీళ్లు నిధులు నియామ కాలకోసం వచ్చిన తెలంగాణ రాష్ట్రంలోఈ పదేళ్లలో టిఎస్పిఎస్ సీ ఉద్యోగం కూడా భర్తీ చేయలేకపోయింది. 2012లో 2014లో తెలంగాణ రాష్ట్రం కావాలని కోరారని తెలంగాణ బిల్లును మొదట రాజ్యసభలో ఆమోదించింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు... పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీల పోరాటం రిక్వెస్ట్ తోనే సోనియాగాంధీ ప్రధాన మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు.తెలంగాణ ఎందుకు ఏర్పడ్డది. పది సంవత్సరాలు తెలంగాణలో పాలన నలుగురు వ్యక్తుల పాలనలో( తండ్రి కొడుకు కూతురు అల్లుడు) చేతిలోకి వెళ్ళిపోయింది.ఫామ్ హౌస్ లో పడుకొని నిజాం రాజులాగ వ్యవహరిస్తున్నాడు.405 కిలోమీటర్లు తెలంగాణలో రాహుల్ గాంధీ జోడోయాత్ర నిర్వహించిన నేపథ్యంలో రాహుల్ గాంధీ యాత్ర తర్వాత తెలంగాణలో కొత్త కాంగ్రెస్ కొత్త రాహుల్ గాంధీ కనిపిస్తున్నాడు. ప్రజలు కూడా కాంగ్రెస్ వైపు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొస్తున్న ఆర్ గ్యారంటీ పథకాలు ఇంటింటికి వెళ్లాయని ఈ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. మహాలక్ష్మి,, రైతు భరోసా, జీవన్ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లులు,వికాసం,చేయూత.ఈ గ్యారంటీ పథకాలను ప్రజలు సమ్మతిస్తున్నారు. స్వాగతిస్తున్నారన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని,,నలుగురి చేతిలో ఉన్న ప్రభుత్వం కావాలా. ప్రజల ప్రభుత్వం కావాలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరంలోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పేద మహిళకి సంవత్సరానికి వాళ్ళ అకౌంట్లో 30000 రూపాయలు,కౌలు రైతులకు 15 వేల రూపాయలు,వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తుందని చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు కాంగ్రెస్ ఉంటే మరోవైపు బిజెపి టీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీలు ఉన్నాయని తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి పెరిగిపోయిందన్నారు..కెసిఆర్ నిజం షాహి లాగా పరిపాలిస్తున్నాడని.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు... కేవలం ఒక కుటుంబం నలుగురు వ్యక్తుల చేతిలోనే పాలన ఉంది.కాంగ్రెస్ హయాంలో పెద్దపెద్ద నీటిపారుగల ప్రాజెక్టులు కట్టామని అవి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమైపోయి సంవత్సరానికే దాని డొల్లతనం బయటపడిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి పూర్తి విశ్వాసం ఉంది అధికారంలోకి వస్తున్నామని ప్రతి కార్యకర్త ఆర్గారంటీలను గడపగడపకు తీసుకెళు ున్నారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు..కెసిఆర్ కారు పాతదైపోయిందని తెలంగాణ సమాజం కేసీఆర్ పాత కారు ను పాతరేసే రోజు వచ్చిందన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు గంటలు మాత్రమే కరెంటు వస్తుందని బిఆర్ఎస్ ఆరోపిస్తుందన్న ప్రశ్నకు మేము 24 గంటలు కరెంట్ ఇస్తామని మేనిఫెస్టో లోనే పెట్టామని కరెంట్ ఫుల్ గా ఇస్తామని దానిపై అనుమానాలు లేవన్నన్నారు.కెసిఆర్ నరేంద్ర మోడీ ఇద్దరు ఒక్కటేనని ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేదన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు 3016ల నిరుద్యోగ భృతి ఇస్తా అని ఇవ్వలేదని నిరుద్యోగ భృతి ఎటు వెళ్ళిందని ప్రశ్నించారు.తెలంగాణ రావాలని ఏసీ రూములలో కూర్చుని ఫైట్ చేసింది కేసీఆర్.అని కానీ మన్మోహన్ సింగ్ సోనియా గాంధీ ఇతర కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేర్చడం కోసం తెలంగాణ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో. ఏ ఐ సీ సీ జనరల్ సెక్రెటరీ జయరాం రమేష్, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ గౌతమ్, మండల నాయకులు నారాబోయిన రవి ముదిరాజ్, మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, జాజుల అంజయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, బూడిద లింగయ్య యాదవ్, జాల వెంకటేశ్వర్లు, వట్టికోటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**సూర్యాపేట టౌన్ నవంబర్ 24 మనం న్యూస్:** బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ఓటర్లు మరోసారి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధిని కొనసాగించేలా ఆశీర్వదించాలని మంత్రి సతీమణి సునీత కోరారు. శుక్రవారం పట్టణంలోని 25వ వార్డులో గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని, సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, రాష్ట్రం, దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పెట్టుకున్న మంత్రికి మూడవసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత, ఆ పార్టీ నాయకులు ఆకుల లవకుశ, తదితరులు పాల్గోన్నారు.

**కాంగ్రెస్‌ను వీడిన కౌన్సిలర్**

సూర్యాపేట మున్సిపల్ 43వ వార్డు కౌన్సిలర్ నామ అరుణ కాంగ్రెస్ పార్టీని వీడి శుక్రవారం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి గులాబీ కండువ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నామ ప్రవీణ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కౌన్సిలర్‌కు అదైర్య పడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పట్టణ ంలోని చిన్న



మసీదు వద్ద 50 మంది ముస్లీం మైనార్టీలు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం సుమంగలి ఫంక్షన్ హాలులో నాయి బ్రాహ్మణులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సంబంధ వర్గాలకు పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని, నాయి బ్రాహ్మణులకు ఉచితంగా 250 యూనిట్ల విద్యుత్, బిసి బంధులో లక్ష ఆర్థిక చేయుతనందించినది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కోన్నారు. పట్టణంలోని మహిళా చిరు వ్యాపారులు సోమగాని వేణు ఆధ్వర్యంలో, మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకున్నారు. మహిళలు మాట్లాడుతూ..... మంత్రి హయంలో మాముళ్లు లేవని, బెదిరించే



వారులేరని ఎంతో ప్రశాంతంగా తమ వ్యాపారాలను చేసుకుంటున్నామని, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నామని, నియోజకవర్గ ప్రజలమంతా ఏకమై మంత్రి జగదీష్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుకోవాలని కోరారు. అనంతరం పట్టణంలోని 48వ వార్డులోని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు బొమ్మిడి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కో ఆప్షన్ సయ్యద్ రియాజుద్దీన్, మహిళా చిరువ్యాపారులు రేణుక, నాగమణి, శశిరేఖ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# కాంపోజిట్ సిలిండర్ల వాడకం సురక్షితం... సాయి సుభాల్

**కోదాడ,నవంబర్ 24(మనం న్యూస్):** పట్టణంలోని స్థానిక అంజన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నందు శుక్రవారం వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్ల వాడకంపై అవగాహన కల్పించే కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సాయి సుభాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కూడా కాంపోజిట్ సిలిండర్లు వినియోగించాలని,ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం



వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఇండేన్ డివిజన్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ కె కీర్తి,సేల్స్ ఆఫీసర్స్ అంకుర్,దిలీప్ పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధి కోసమే బిఎస్పీ



**సూర్యాపేట నవంబర్ 24 మనం ప్రతినిధి:** బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసమే బిఎస్పీ పార్టీ అవతరించిందని ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని 7,8,9వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్, రుణమాఫి, యువతకు ఉద్యోగాల విషయంలో మోసపూరిత వైఖరిని అవలంభించిందని విమర్శించారు. తొమ్మిన్నర సంవత్సరాలలో లేని గృహలక్ష్మి ఎన్నికల ముందు గుర్తుకు వచ్చిందాని ఎద్దేవా చేశారు. బహుజనుల జాతి మేలుగొపడం కోసం ప్రాణత్యాగానికైన సిద్ధమని అన్నారు. అడ్డమీద కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ లబ్ధి చేసిందో జగదీష్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మధ్యం, డబ్బుతో ప్రజలను మభ్యపెట్టేందుకు తెరలేపారని అన్నారు. బడుగుబలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేవలం బిఎస్పీ పార్టీనే తప్ప ఏపార్టీ కాదని కుండబద్దలు కొట్టారు.

**పలువురు ఇతర పార్టీకి చెందిన అభ్యర్థులు బిఎస్పీలో చేరికలు**

నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట రూరల్ టేకుమట్ల గ్రామం నుండి 200 మంది, అలాగే పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామం నుండి 100 మంది కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఆ పార్టీలకు రాజీనామ చేసి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో పసుపలేటి పద్మ, కొత్త లక్ష్మీ, జ్యోతి, అలివేలు,నాగమ్మ, జానకమ్మ, సౌమ్య, శిరీష, స్రవంతి, బేగం, దాసరి వెంకన్న, యాదయ్య, లింగస్వామి, కాటమయ్య, నర్సింహా, రాజు, బాసయ్య,వేంకటేష్, వెంకన్న, మురళీ తదితరులు ఉన్నారు.

# నల్లగొండలో భూపాల్ రెడ్డి గారి గెలుపు ఖాయం

**- టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోసంగి శీను మాదిగ**



**నల్గొండ నవంబర్ 24 (మనం న్యూస్)** ఆదర్శంగా నల్గొండ పట్టణంలో కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి విజయం కోసం విస్తృతంగా గడప గడపకు వెళ్లి కారు గుర్తు కు ఓటేసి పార్టీ గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డిని పట్టణ ప్రజలు ను ఉద్దేశించి మాట్లాడుతూ నల్గొండ పట్టణ అభివృద్ధి కోసం కోటి లా రూపాయలు పైగా పనులు కనబడుతున్నాయి డివైడర్లు గ్రీనరీ సెంటర్ లైట్లు ప్రజలు పదిసార్లు ఆలోచించి కంచర్ల భూపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపియ్యాలి ఈ కార్యక్రమంలో ఈసా వెంకన్న నాగరాజు పండు రమేష్ యాదవ్ మహేష్ వెంకన్న రాంబాబు తదిర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుంటాం...

**-మొదటి ఓటు కాంగ్రెస్ కే వేస్తాం...**

**-కాంగ్రెస్ పార్టీలో భారీగా యువకుల చేరిక...**



**భువనగిరి, నవంబర్ 24 (మనం న్యూస్):** భువనగిరి పట్టణ ఇందిరానగర్ 22వ వార్డు, 23వ వార్డులకు సంబంధించిన సుమారు 26 మంది యువకులు తాతల నాటి నుండి ఇందిరా గాంధీ మీద అభిమానంతో ఉన్న కుటుంబాలకు సంబంధించిన నూతనంగా ఓటు నమోదు చేసుకొని మొదటిసారి ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని కాంగ్రెస్ పార్టీకి ఆకర్షతులై రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ద్వారా యువకులకు భారత్ జూడో నఫ్రత్ చోడ అనే సందేశంతో యువకులకు ప్రేరేపణ కలిగించి అలాగే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పేద ప్రజలకు లబ్ధి చెందుతూనే ఉద్దేశంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి అనిల్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, 22వ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లకిషోర్, బట్టు మహేందర్, బుగ్గ మైసయ్య, బండారు అశోక్ వర్ధన్, గోపి బాబు, కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా యువకులు పడిగెల మణికంత, భూషపాక దినేష్, పల్లెర్ల విజయ్, భూషపాక సంపత్, కోళ్ల బాలు, బర్రె వరుణ్, బర్రె భువన్, వడ్లకొండ శివ, ఇటికల మహేందర్, బర్రె వంశీ, కుశంగళ్ళ రాము, పాకాల అనిల్, బందేల ప్రసన్న, ఎండి సాదిక్, భానోత్ వరుణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు



**చిట్యాల, నవంబర్ 24(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణంలో ప్రచారంలో భాగంగా మదీనా మజీద్ దగ్గర జడల ఆది మల్లయ్య మార్కెట్ చైర్మన్ ప్రచారం నిర్వహించారు. గతంలో పరిపాలించిన పార్టీలు ముస్లింలను కేవలం ఓటుబ్యాంక్ గానే చూశాయి. స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు దాటినా మైనారిటీల బతుకులు మారలేదు. వెలుగులు కానరాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నది. షాదీముబారక్, 206 మైనారిటీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు , ఇమామ్, మౌజన్‌కు గౌరవవేతనం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లు, రంజాన్ తోఫా, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణలాంటి అనేక కార్యక్రమాలు మైనారిటీల ప్రగతికి మైలురాయిగా నిలుస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చినవేగాక ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తూ మైనారిటీ జీవితాల్లో వెలుగు నింపుతున్నది అని అన్నారు. మీ ఓటును కారు గుర్తుకు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కౌన్సిలర్లు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, బెల్లీ సత్తయ్య, జిట్ట బొందయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కో అప్షన్ మేంబర్ ఎండీ .జమీరుద్దీన్, యాసిన్, షరీఫ్, మునీర్, నిస్సార్, ముజాహిద్, ఇస్మాయిల్, బాసీద్, వహీద్, ఉస్మాన్, సమీర్, ఉమేర్, నయీమ్, ఇలియాజ్, సోహెల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిరుమర్తి గెలుపును కాంక్షిస్తూ చెరువుగట్టు చేరుకున్న పాదయాత్ర



**చిట్యాల, నవంబర్ 24(మనం న్యూస్):** చిట్యాలలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయం నుండి చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య మూడోసారి గెలవాలని కాంక్షిస్తూ.. చిట్యాల మాజీ జెడ్పి టిసి, చిట్యాల మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో పాదయాత్ర జరిగింది. సుంచు రవి,జిట్ట దశరథ, బందెల మల్లేష్, జోగు శ్రీకాంత్, నవీన్, చేకూరి మహేష్, జిట్ట నాగ రాజు, బొల్లూరి పవన్, చేకూరి సురేష్, చేకూరి జానీ పాదయాత్రలో పాల్గొని శుక్రవారం సాయంత్రానికి చెరువుగట్టుకు చేరుకున్నారు. పార్టీ శ్రేణులు వారికి దారి పొడవునా స్వాగతం పలికారు.

## అభివృద్ధిని చూసి నోముల భగత్ కుమార్‌ను గెలిపించండి



**నాగార్జునసాగర్ నవంబర్ 24 మనం న్యూస్:** ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి నోముల భగత్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి ప్రజలను కోరారు శుక్రవారం పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నామని ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. నాగార్జునసాగర్ ని మున్సిపాలిటీగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య చొరవతోనే నందికొండ మున్సిపాలిటీగా అవతరించందని తెలిపారు మున్సిపాలిటీలో సీసీ రోడ్లు ఆధునిక బస్టాండ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు మల్టీ షాపింగ్ మాల్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీ చెందుతుందని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కే సాధ్యమని అన్నారు ఈఎన్నికల్లో నాగార్జునసాగర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ ను అత్యధిక మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని గెలిపించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పరిశీలన బృందం సందర్శన





**అడవిదేవులపల్లి, నవంబర్ 25, (మనం న్యూస్ ):** అడవిదేవులపల్లి మండల కేంద్రం లోని అడవిదేవులపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం నాడు రాష్ట్ర స్థాయి పరిశీలన బృందం సందర్శించినారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ సైదిరెడ్డి పాఠశాల ప్రార్ధనా సమయానికి ముందే హాజరై అనంతరం తరగతి గదుల్లోకి నేరుగా వెళ్లి బోధనా విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమ అమలు పై హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.వారికి అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

## బిజెపి,బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ఒక తాను గుడ్డలే...
## నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించండి...

**– సిపిఎం జాతీయ కమిటీ సభ్యులు బి వెంకట్**



**వలిగొండ, నవంబర్ 24 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తూ ఒకరినొకరు విమర్శించుకునే బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకే రకమైన విధానాలను అనుసరిస్తూ ప్రజలను దోచుకొని ఎన్నికల్లో వందల కోట్లు కుమ్మరిస్తున్నాయని వీరందరినీ ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని సిపిఎం జాతీయ కమిటీ సభ్యులు బి వెంకట్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వలిగొండ పట్టణంలో నిర్వహించిన సిపిఎం ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏలుతున్న బిజెపి ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా విస్మరించిందని మరొకవైపు స్వాతంత్ర అనంతరం సంపాదించుకున్న ప్రభుత్వ సంస్థలను ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్ అధిపతి అయిన ఆదాని అంబానీలకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించి దేశంలో నిరుద్యోగం లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని కేంద్ర బిజెపి ప్రభుత్వం విస్మరించిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని 10 సంవత్సరాలు గడిచిన వాటిని నెరవేర్చలేకపోయిందన్నారు. దళితులకు దళిత బంధు పేరుతో బీసీలకు బీసీ లోన్ల పేరుతో ఇల్లు లేని పేదలకు గృహలక్ష్మి పేరుతో మోసం చేయడం తప్ప ఆ పథకాలు పేద ప్రజలకు అందిన పరిస్థితి లేదన్నారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని హక్కును కోల్పోయారని అన్నారు. దేశం అధోగతి పాలు కావడానికి 50 ఏళ్ళు ఏలిన కాంగ్రెస్ పార్టీ పుణ్యమేనని వారి పరిపాలన సక్రమంగా లేకపోవడంతో దుర్మార్గమైన బిజెపి పాలన రావాల్సి వచ్చిందని అందుకే బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఓట్లు వేస్తే ప్రజలకు బాధలు మరింత పెరుగుతాయని వారు మాత్రం కోట్ల రూపాయలు సంపాదించుకొని ప్రజలకు అందుబాటులో ఉండరని సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడని తన యొక్క సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజలు మూసి జల కాలుష్యంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మూసి జల కాలుష్యాన్ని నివారించేందుకు గోదావరి జలాల సాధన కోసం ప్రభుత్వంపై పోరాడుతామని పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, విద్యా వైద్య సౌకర్యాల కోసం నిరంతరం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, కల్కూరి రామచందర్, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, సిపిఎం నాయకులు వెల్మకన్నె బాలరాజు, పలసం స్వామి, రాధారపు మల్లేశం, తుమ్మల నర్సిరెడ్డి, దొడ్డి బిక్షపతి, సల్ల ఐలయ్య, కొమ్ము స్వామి, వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి, పిట్టల అంజయ్య, మంగ బాలయ్య, పోలేపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో చూపిస్తూ...ఓట్లు అభ్యర్థిస్తూ...

**– చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
**– బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**



**చిట్యాల, నవంబర్ 24(మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఆపార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమనేత, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు కోరారు. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి పిలుపుమేరకు చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆపార్టీ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తరుపున ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి చిరుమర్తిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఓటుతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 50 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదని విమర్శించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ రూ. 400 అందిస్తామని, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జిల్లా నాయకులు జనపాల శ్రీను, రూపని యాదయ్య, రూపని భిక్షమయ్య, యువజన నాయకులు పాకాల దినేష్, మాజీ ఎంపిటిసి మర్రి అబ్బయ్య, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్ గౌడ్, మర్రి రాంబాబు, మర్రి అశోక్, అనంతుల శంకరయ్య, గోపాల్, శంకర్, బోయ స్వామి, ఉయ్యాల నరేష్, నడింపల్లి గోపాల్, మర్రి మహేష్, మర్రి అశోక్, నరసింహ రామకృష్ణ లక్ష్మీ నరసింహ రాములు కుమార్ శ్రీశైలం వెంకన్న మధు వెంకటేష్ ఐలయ్య లింగయ్య మల్లేష్ వెంకన్న నాయకులు, కార్యకర్తలు, గుత్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అసత్య ప్రచారాలను నమ్మవద్దు

**– తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్న:బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి**



**నాంపల్లి మనం న్యూస్:**ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం నాంపల్లి మండల కేంద్రంలో మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేయడం వలన కార్యకర్తలు ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. తను బీఆర్ఎస్ పార్టీని వీడే ఆలోచన తనకు లేదని రాజగోపాల్ రెడ్డి మాటలనుఆయన శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖండించారు. నాంపల్లి పట్టణంతో పాటు మండలంలో కూడా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ రావడం ఖాయం అని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు రాజగోపాల్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, అయోమయానికి గురి కావద్దని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలను అయోమయానికి గురి చేయడానికి మాత్రమే రాజగోపాల్ రెడ్డి తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రముఖ న్యాయవాది నక్క రవీందర్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఏడు దొడ్ల ప్రభాకర్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ నక్క చంద్రశేఖర్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు నాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి సత్తయ్య సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య వార్డు మెంబర్లు మహాత్మా తోటి సత్తయ్య పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి టిఆర్ఎస్ మండల యువ నాయకులు ఎద్దుల పృథ్వీరాజ్ గాదెపాక వేలాద్రి రాగి పని శ్రవణ్ కుమార్ టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన గెలిచేది బీఆర్ఎస్ పార్టీ

**– కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి**

**మనం న్యూస్ నాంపల్లి:** ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది మాత్రం బీఆర్ఎస్ పార్టీ అని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నాంపల్లి మండలంలోని గానుగుపల్లి ,మహ్మదాపురం ,గట్ల మల్లేపల్లి, తుమ్మలపల్లి ,పకీర్ పురం ,సుంకిశాల, ముష్టి పెల్లి పలు గ్రామాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా హారతులతో, బోనాలతో, కోలాటాలతో, డప్పు, డీజే సప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన



మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వదించి పంపిండు అని ప్రజలందరూ తమను దీవించి గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోతానన్నాడు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మునుగోడు నియోజకవర్గంలో లక్ష్మణపురం, చెర్లగూడెం 20 టీఎంసీల గల ప్రాజెక్టులను రెండు వేల కోట్లతో పనులు జరుగుతున్నాయని అవి పూర్తి అయితే మునుగోడు నియోజకవర్గంలో పాటు పలు గ్రామాలకు సాగు తాగునీరు అందించడానికి ప్రభుత్వం నుండి కృషి చేస్తానన్నాడు. గతంలో ఫ్లోరైడ్ వలన ఎంతో మంది ప్రజలు ప్రాణం ఉన్న జీవాలుగా బతికేవారని ఫ్లోరైడ్ భూతాన్ని పారదోలడంతో సీఎం కేసీఆర్ పాత్ర ఎంతో ఉందన్నాడు . తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ తెచ్చిండు అని అలాంటి నాయకుడే మనకు ముఖ్య మంత్రిగా ఉంటే తెలంగాణ ప్రాంతంగా శస్యశ్యామలంగా మారుతుందని అన్నారు. గతంలో ఎమ్మెల్యే, ఎంపీ ,ఎమ్మెల్సీగా చేసిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో ఒక్క రూపాయి పనైనా చేయలేదన్నారు. ఆయన కేవలం తన కాంట్రాక్టుల కోసమే ఝూర?ండ్ ఢిల్లీలో తిరుగుతాడు తప్ప మునుగోడు గల్లీలలో తిరగలేదు.

# కెసిఆర్ మాయమాటలు నమ్మి మోసపోకండి

**-తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వండి...**

**నాంపల్లి మనం న్యూస్ :** నాంపల్లి మండలంలో ఎన్నికల నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం నాంపల్లి మండలంలోని ఫకీర్ పురం, శుంకిశాల, బండ తిమ్మాపురం, ముష్టిపల్లి, రాజా నాయక్ తండ, దేవత్‌పల్లి, రెఖ్య తండా, నామనాయక్ తండ, పస్నూర్, చల్లవానికుంట, తిరుమలగిరి, మల్లప్ప రాజు పల్లి, తుంగపాడు, తుంగపాటి గౌరారం, నాంపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు కేసీఆర్‌కి అవకాశం ఇచ్చారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వండి... ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు కెసిఆర్ నియంత పాలను పారదొలడానికి గతంలో బిజెపికి వెళ్లిన ఇప్పుడు కాంగ్రెస్ లోకి వచ్చిన కేసీఆర్ నియంత పాలనను రూపుమాపడమే నా లక్ష్యం దళిత బంధు బీసీ బందు గిరిజన బంధు



అంటూ మాయ మాటలు చెబుతాడు రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు.. నమ్మి మోసపోవద్దు పరిపాలించమని కేసీఆర్ కు అధికారం ఇచ్చిన ప్రజలు.. కెసిఆర్ సరిగా పనిచేయకపోతే ప్రశ్నించమని కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలను గెలిపించి అసెంబ్లీకి పంపించారు... కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను 12 మందిని కొనుక్కుపోయి ప్రశ్నించే గొంతు,, ప్రతిపక్షం లేకుండా చేశాడు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన సబితా ఇంద్రారెడ్డి టిఆర్ఎస్ లోకి వెళ్లి మంత్రయింది ఇది మీ అందరికీ తెలిసిన విషయమే నేను పార్టీకి పదవికి రాజీనామా చెయ్యగానే ఫామ్ హౌస్ లో పడుకున్న కేసీఆర్ ను మీ కాళ్ళ దగ్గరికి తీసుకొచ్చా... నేను చేసిన పోరాటం పదవి త్యాగం మునుగోడు ప్రజల కోసమే... కష్టపడి సంపాదించిన సొమ్ముతో కుటుంబాలను కాపాడిన చేతులు ఇవి.. ఎవరు ఇలాంటి వారు మీ అందరికీ తెలుసు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రచారంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, పిసిసి జనరల్ సెక్రటరీ ఉన్న కైలాష్ నేత, నాంపల్లి జెడ్పిటిసి వెలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పానగంటి రజని వెంకన్నగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, ఎరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య కత్తి రవీందర్ రెడ్డి, గజ్జల శివా రెడ్డి, శీలం జగన్ మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొంగిడి సునీత అభివృద్ధి చేశారు

**– ఆశీర్వదించండి**

**– పదేండ్లులో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయండి**

**–డీసీసీబీ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి**

**యాదగిరిగుట్ట, నవంబర్ 25 (మనం న్యూస్)** పదేళ్లలో ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఓటు వేయాలని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం యాదగిరిగుట్ట మండలం లోని వంగపల్లి, చోల్లేరు, మర్రిగూడెం గ్రామాలలో టెస్కబ్ వైస్ చైర్మన్ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచినీటి కోసం అష్టకష్టాలు పడ్డారు,బిందెడు నీటి కోసం మహిళలు చేతిపంపుల వద్ద గంటల కొద్దీ నిరీక్షించిన పరిస్థితి,నల్లా నీళ్లు రాక ఆందోళనకు దిగిన సంఘటనలు అనేకం, ఇప్పుడా దుస్థితి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా సురక్షిత తాగునీటిని అందించాలనే





బృహత్తర లక్ష్యంతో మిషన్ భగీరథకు శ్రీకారం చుట్టి ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించి మహిళల కష్టాలకు తీర్చారనిన్నారు, ఉమ్మడి పాలనలో ఆలేరు ఎడారిగా మారిందని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు పచ్చగా మారిందని



అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చారని మేనిఫెస్టో లేని అంశాలనే కాకుండా ప్రజలకు అవసరమైనటువంటి పథకాలను అమలుచేసి ఘనత కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ధరణి తీసివేస్తాను అని అంటున్నారని ధరణిని తీసివేస్తే రైతులకు రైతుబంధు రాదని అన్నారు. రైతులకు దేశంలోనే 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఘనత తెలంగాణలోనే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూరి అనురాధ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వెంకటయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రచారం నిర్వహించిన చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, నవంబర్ 24(మనం న్యూస్):** చిట్యాల మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన నకిరేకల్ శాసనసభ్యుడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య. పట్టణంలోని గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, చిట్యాల పట్టణంలో తాను చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, వైకుంఠధామం, సీసీ రోడ్స్, డ్రైనేజీలు,చేసిన అభివృద్ధి పనులను, ఎల్ఓసీలు, సీఎం రిలీఫ్ ఫండ్స్, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ ముందుకెళ్లానని వివరిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గడప గడపకు వివరిస్తూ, మరొకసారి తనకు అవకా శం కల్పించాలని ఇంకా అభివృద్ధిలో ముందుకు చిట్యాల పట్టణాన్ని తీసుకెళ్తానని వివరిస్తూ ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ జెడ్పిటిసి, కౌన్సిలర్ చేపూరి రవీందర్, మలిదశ ఉద్యమకారుడు కోనూరు సంజయ్ దాస్ గౌడ్, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, గుండెబోయిన సైదులు, జడల అది మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరనగర్ (మాల్)లో జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం



**చింతపల్లి నవంబర్24(మనం న్యూస్):** సిపిఐ, తెదేపా బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఈసారి కెసిఆర్ కు ఓటు వేస్తే గ్రామాలలో ఉండే భూములన్నీ కబ్జాలు చేసి ప్రజలను అయోమయ స్థితిలో తీసుకెళ్లే ప్రయత్నం ఉంటుందన్నారు. కుటుంబ పరిపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో కేవలం అధికార పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఎద్దేవా చేశారు. నేనావత్ బాలునాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించి రామరాజ్యం తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రస్తుతం బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూరే లక్ష్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజహర్ అలిబెగ్, జగదీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, ఇమ్రాన్, రహీమ్, కదారి జంగయ్య, సురిగీ వెంకటయ్య, అల్వాల జంగయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముడిగ మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకంటి శివ, మొగుతాల మహేష్, పాలకుర్ల రాజు, వార్డు సభ్యుడు బాణాల దయాకర్, స్వామి, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న మత్స్యాద్రి బ్రహ్మోత్సవాలు...



**వలిగొండ, నవంబర్ 24 (మనం న్యూస్):** వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోగల శ్రీ మత్స్య గిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో దేవదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ రామకృష్ణ రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ద్వారతోరణ, ధ్వజ కుంభ ఆరాధన, మూర్తి కుంభారాధన, చతుస్థానార్చన, నిత్య హెూమాలు, పూర్ణాహుతి, శ్రీ స్వయంభు స్వామివారికి నవ కలశ స్నపనం, బలిహరణం, నివేదన, తీర్థప్రసాద గోష్టి, నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం మహెూత్సవం నిర్వహించనున్నట్లు ఈ కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈవో సల్వాద్రి మోహన్ బాబు అన్నారు.

## ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి: సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు బట్టు అనురాధ కిషన్ రెడ్డి



**చింతపల్లి నవంబర్ 24 (మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కులుకులపల్లి సర్పంచ్ బట్టు కిషన్ రెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కులుకులపల్లి వారి స్వగృహంలో శ్రీ సత్యనారాయణ స్వామివ్రతం, పరమశివునికి పంచామృత అభిషేకం విచేసిన స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, గురుస్వాములు మట్ట యాదయ్య, మల్లోకు జగదీష్, మల్లయ్య , తదితులున్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**వలిగొండ, నవంబర్ 24 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పట్టణ కేంద్రంకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బు శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, పంజాల రమేష్ ఎల్లంకి పూజ బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ పల్సం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

**- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్ళీ పాత రోజులకు ఓటు వేసినట్లే:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

62,63

**కోదాడ,నవంబర్ 24(మనం న్యూస్)** కోదాడ పట్టణంలో పలు వార్డులలో ప్రచార నిర్వహిస్తూ,కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.రానున్నది సంక్షేమ కాలమని,ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజు అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు.ఆసరా పెన్షన్లను పెంచుతున్నారని,వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు, రైతుబంధు కింద ఇచ్చే నిధులు పెంచాతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారని చెప్పారు. అదేవిధంగా 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వనున్నట్లు ప్రకటిoచారు. పేద కుటుంబాల పిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీముభారక్ అమలు చేశామన్నారు.కంటి వెలుగు ద్వారా వెలుతురు నిచ్చారని చెప్పారు.మన సమస్యలు మనమైతెనే పరిష్కరించు కోగలుగుతాం మన కారు గుర్తుకు ఓటేసి మన కేసిఆర్‌ని గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు... మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే కెసిఆర్,కేటీఆర్ ల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఒక్క సారి అవకాశం





కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఆపద మొక్కులు మొక్కుతోంది,తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పది అవకాశాలు ఇచ్చారు.కానీ వారు పదవులను అనుభవించారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే మళ్ళీ పాత రోజులకు ఓటు వేసినట్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రైతుబంధు లేదు,ఉచిత కరెంటు లేదు,నీళ్లు వస్తలేవు,రైతుబీమా లేదు, ఆడపిల్లల పెళ్లి చేసుకుంటు కల్యాణలక్ష్మి రాదు, వృద్ధులకు ఆసరా పింఛన్లు రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇవ్వడం లేదు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలని ఆయన అన్నారు.ప్రస్తుతం కర్ణాటక లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు కాకపోవడంతో రైతులు, ప్రజలు తిరగబడి రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి కర్ణాటక లో కనిపిస్తుంది..ఇప్పుడు తెలంగాణలో ఎలక్షన్లు ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింది ఆపద మొక్కులు మొక్కుతున్నారు,ఈ డిక్లరేషన్ లో దళిత బంధు పథకం పై ఊసే లేదు..దీనికి నియోజకవర్గం దళిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాధానంచెప్పాలన్నారు.ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుగుతూ ఒక్క చాన్స్ ఇవ్వండి అని అడుక్కుంటున్నడు.ఆయనకు,మీ అందరికీ గుర్తు చేస్తున్నా 75 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం ఒక్కఛాన్స్ కాదు మన రాష్ట్రంలో పది సార్లు అవకాశం ఇచ్చారు కానీ వారు పదవులను అనుభవించారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే ప్రజలకు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్,టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,పట్టణ నాయకులు,ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పార్టీ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించాలి



**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**- ప్రజా పోరాటాల వారధి సిపిఎంకు మద్దతు ఇవ్వండి**

**- దోనూరి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలి**

**నాంపల్లి,నవంబర్ 24(మనం న్యూస్)** మతోన్మాద బిజెపిని ఓడించాలని, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సిపిఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్లు వేసి



గెలిపించవలసిందిగా ఈరోజు నాంపల్లి మండలం గట్లమల్లేపల్లి, రేవల్లి, జమ్మిగడ్డ పసునూరు, నాంపల్లి చిట్టెంపాడు, నవ్వులగూడెం, దామెర, నేరెళ్లపల్లి, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ఈ సందర్భంగా మాట్లాడుతూలి కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరని అన్న రాజగోపాలరెడ్డి ఎర్ర జెండా మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు సంగారెడ్డిలో సిపిఎం ఆఫీస్ కి వెళ్లి ఓట్లు వేయమని అడగడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసం బిఆర్ఎస్‌తో జతకట్టామనివారు అన్నారు. కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. రైతులు కార్మికులు వ్యవసాయ కూలీల హక్కుల కొరకు పోరాడింది కమ్యూనిస్టులేననివారు అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చింది కమ్యూనిస్టులేనని అన్నారు. దేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను బే శరత్ గా ఉపసంహరించుకొని రైతు పోరాటాల ఎదుట ప్రధాని మోడీ మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి కై త్రాగునీటి కై పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు పోరాటం వలనే గ్రామాలలో ఇండ్ల స్థలాలు దక్కాయని అట్టి స్థలాలను చిన్నాభిన్నం చేశారని అన్నారు. లిప్రచార కార్యక్రమంలో సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, కే రాజు, పల్లేటి వెంకటయ్య, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రకుమార్ గెలుపు కోసం గోడకొండ్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

**చింతపల్లి నవంబర్ 24(మనం న్యూస్)** దేవరకొండ ఎమ్మెల్యే లిరామావత్ రవీంద్ర కుమార్ అత్యధిక మెజార్టీ ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం లిగోడకొండ్ల గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు శుక్ర వారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి వేంకటేశ్వరనగర్ (మాల్) లో ఇంటింటికి తిరుగుతూ డప్పు వాయిస్తూ ముమ్మర ప్రచారం చేపట్టారు. అనంతమైన మాట్లాడుతూ..... ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఎద్దేవా



చేశారు. వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలిచారని భీమా వ్యక్తం చేశారు. ఏ గ్రామంలో చూసినా ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించడం సంతోష దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాదేపల్లి పులిరాజు గౌడ్, మాస భాస్కర్, మల్లోజు జగన్ చారి, బాదేపల్లి నిరంజన్ గౌడ్, గ్యార పోచయ్య, గడ్డం శేఖర్ గౌడ్, జి ట్ట జగన్, తుప్పరి మల్లేష్, రత్నాల వేణు,లి మేకమల్ల మల్లయ్య, పల్లెటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు

**– మిర్యాలగూడ, మునుగోడ్ నియోజకవర్గాల ఈ.వి.యం. కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన.**

**– జిల్లా కలెక్టర్ఎ,న్నికల అధికారి ఆర్ వి కర్ణన్**





**నల్లగొండ, నవంబర్ 24( మనం ప్రతినిధి)** నల్లగొండ జిల్లాలో పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు.శుక్రవారం నాడు మునుగోడు, మిర్యాలగూడ నియోజకవర్గాలకు సంబందించి గురువారం ప్రారంభమైన ఈ.వి.ఎంలు,బ్యాలెట్ యూనిట్ లు,కంట్రోల్ యూనిట్ లు, వివి ప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాలెట్ యూనిట్లలో పేపర్ బ్యాలెట్ పేపర్ లోడింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తి చేశారు. ఇంకా ఎన్ని బ్యాలెట్ యూనిట్లు పెండింగ్లో ఉన్నాయని సెక్టార్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ యూనిట్ లో అభ్యర్థుల నమోదును వారి ఏజెంట్ల సమక్షంలో చేసి వారందరికీ ఒకసారి అవగాహన కలిగించాలన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో అభ్యర్థుల ఏజెంట్లు, ఇంజనీర్లు, సెక్టార్ ఆఫీసర్లు మాక్ పోల్ నిర్వహించి సర్టిఫై చేయాలన్నారు. అన్ని సరిచూసుకున్నాక సంబంధిత ఈవీఎంలపై లేబుల్లను వేసి ఉంచాలన్నారు. అదే విధంగా రిజర్వ్ లో ఉన్న ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లను కూడా కమిషనింగ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 30వ తేదీన పోలింగ్ ఉన్నందున, 29వ తేదీన డి అర్.సి.సెంటర్ లో ఉదయం నుంచే ఎన్నికల సామాగ్రి బూతుల వారీగా పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున తడవని ప్రదేశాలైన పెద్దపెద్ద హాల్స్, వరండాలు, మొదలగు ప్రదేశాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆర్.ఓలకు సూచించారు.మునుగోడు నియోజకవర్గానికి డాన్ బాస్కో జూనియర్ కళాశాలలో రిజర్వ్‌తోకలిపి 383 కంట్రోల్ యూనిట్లను, 1153 బ్యాలెట్ యూనిట్లు, 429 వివి ప్యాట్లు మిర్యాలగూడ నియోజకవర్గానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిజర్వుతో కలిపి 328 కంట్రోల్ యూనిట్లు, 658 బ్యాలెట్ యూనిట్లు, 368 వివి ప్యాట్ల చొప్పున సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ దామోదర్ రావు మిర్యాలగూడ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి... అభివృద్ధి చేసి చూపిస్తా...

**– గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో కుంభం**





**భువనగిరి, నవంబర్ 24 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గంజ్ ఏరియా విద్యానగర్, కిసాన్ నగర్ లోని పలు వార్డులలో శుక్రవారం ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం లో వార్డు ప్రజలు, మహిళలు మంగళహార తులతో అనిల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలను ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని, ఒక్క అవకాశం ఇచ్చి తనను ఆశీర్వదించి గెలిపించమని, నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం శంకుస్థాపనాలకే పరిమితమైందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల రాజ్యం వస్తుందని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తెలంగాణ ఉద్యమ కారుడు రిటైర్డ్ ఉద్యోగి శెట్టి బాలయ్య యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కోర్టులో న్యాయ సేవలు అందిస్తున్న లాయర్లను రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డుల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..!

**– 31వ వార్డు ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు..!**



**మిర్యాలగూడ నవంబర్ 24 (మనం న్యూస్):** మైనార్టీ ఇతర వర్గాల సంక్షేమం అభివృద్ధికికి పాటు పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని 31వ వార్డు బంగారుగడ్డ లో ఆ వార్డు చాంద్ పాషా అధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ లీడర్లు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో అనేక పథకాలు అమలయ్యాయని వాటి కొనసాగింపు కు మళ్లీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది లేదు, స్కీం లను అమలు చేసేది లేదన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎండి హబీబ్, ఖలీల్, సాదిక్, బత్తిని సాయి, ప్రసాద్, మహేష్, సంతోష్, రఫీ, ఇమ్రాన్, పురం వెంకట్, మౌజం అలీ, నవీన్ ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి..!

**– ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ నవంబర్ 24 (మనం న్యూస్):** స్వరాష్ట్ర సాధకుడు,సీఎం కేసీఆర్ పాలనలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందని ఇందుకు మైనార్టీల స్కూళ్ల ఏర్పాటు, షాదీ ముబారక్, ఇతర స్కీంలే నిదర్శమని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రాంచంద్రగూడెం, సీతారాంపురం, షాబ్ నగర్ ఏరియాల్లో మసీద్ ప్రాంగణాల్లో మైనార్జీలను కలిసి ముస్లిం మత పెద్దలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి తనకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. మైనార్టీ బంధు, విదేశీ విద్య, ఇతర స్కీం లను అమలు చేస్తామన్నారు. అదే విధంగా నల్లమోతు సిద్ధార్థ, చైతన్య మసీదు ప్రాంగణాల్లో మైనార్టీ సోదరులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కారు గుర్తుకు ఓటేసి భాస్కర్ రావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, కరీం, పాష, అహ్మద్ చావూష్, చాంద్ పాషా, ఎండి హబీబ్, ఖలీల్, మదార్ బాబ, గయాస్, నజీర్ తదితరులున్నారు.

## జొన్నగడ్డగూడెం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**నల్గొండ -నవంబర్ 23 (మనం న్యూస్):** నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ నామిరెడ్డి వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకులు పాశం సంపత్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని జొన్నగడ్డలగూడెం, బండ్ల వారి గూడెం గ్రామాల్లో శుక్రవారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదల బతుకులు వెలుగులు నిండుతాయని అన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ తమ ఓటు వేయవలసిందిగా ప్రజలను కోరారు. నీళ్లు నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ మాయమాటలతో ప్రజలను తీవ్రంగా మోసం చేశారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకపోగా కెసిఆర్ కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు వచ్చినట్లు తెలిపారు.కెసిఆర్ నియంత పాలన కుటుంబ పాలనను అంతమొందించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరు వివేకంతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ వార్డులో సింగం లక్ష్మి రామ్మోహన్ ప్రచారం

**నల్గొండ -నవంబర్ 24 (మనం న్యూస్):** నల్గొండ పట్టణ పరిధిలోని 47వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి 'కంచర్ల భూపాల్ రెడ్డి' గారి గెలుపు కోసం వారి సతీమణి శ్రీమతి రమాదేవి గారు మరియు వార్డు ఇంఛార్జి సింగం లక్ష్మి రామ్మోహన్ గారు,చకిలం సంధ్యా రాణి వేణుగోపాలరావు గారు,సింగారపు విజయ్ కుమార్, చకిలం వంశీ కృష్ణ,భయ్యా కృష్ణ సయ్యద్ కాజా, సతీశ్ కుమార్,అషు, అజయ్ కుమార్, తడెంఅనీల్, అనీల్ నాయక్,వంశీ, మరియు భారీ సంఖ్యలో మహిళా కార్యకర్తల ఆధ్వర్యంలో సతీశ్ నగర్ బూతులో ప్రచారం విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ పథకాలు భూపాల్ రెడ్డి గారు చేసిన అభివృద్ధిని అభినందిస్తూ ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి రమాదేవి ప్రచారం



**నల్గొండ నవంబర్ 24 (మనం న్యూస్):** నల్గొండ పట్టణ పరిధిలోని 47వ వార్డులో బిఆర్స్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి 'కంచర్ల భూపాల్ రెడ్డి' గారి గెలుపు కోసం వారి సతీమణి శ్రీమతి రమాదేవి గారు మరియు వార్డు ఇంఛార్జి సింగం లక్ష్మి రామ్మోహన్ గారు,చకిలం సంధ్యా రాణి వేణుగోపాలరావు గారు, సింగారపు విజయ్ కుమార్, చకిలం వంశీ కృష్ణ,భయ్యా కృష్ణ సయ్యద్ కాజా, సతీశ్ కుమార్,అషు, అజయ్ కుమార్, తడెం అనీల్, అనీల్ నాయక్, వంశీ, మరియు భారీ సంఖ్యలో మహిళా కార్యకర్తల ఆధ్వర్యంలో సతీశ్ నగర్ బూతులో ప్రచారం విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ పథకాలు భూపాల్ రెడ్డి గారు చేసిన అభివృద్ధిని అభినందిస్తూ ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చిట్యాలలో బిఎల్ఆర్ గెలుపుకై ఇంటింటికి ప్రచారం



**అడవిదేవులపల్లి, నవంబర్ 24, (మనం న్యూస్)** అడివిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామలో శుక్రవారం నాలుగవ రోజు మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి-(BLR) గెలుపుకై గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టో పత్రాలను అంద జేసి గడప గడపకు ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు BLR బ్రదర్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆడబిడ్డల పెళ్లి లకు, శ్రీశ్రీనివాస కల్యాణ శుభమస్తు పెళ్లి కనుకతో పాటు ఒక బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు పంపిస్తారాని అన్నారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో జోరుగా ఇంటిట కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**వలిగొండ, నవంబర్ 24 (మనం న్యూస్) :**భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని 256, 255, 253 బూతులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ఇంటిట తిరుగుతూ ప్రజలకు వివరించారు. స్థానికుడైన అనిల్ కుమార్ రెడ్డిని ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరు అనిల్ కుమార్ రెడ్డిని ఆదరించి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మారగొని నరసింహ, పబ్బు లక్ష్మయ్య, దండ మల్లికార్జున్, ఎక్కల దేవి శ్రీనివాస్, వెంకటేశం, బత్తిని సైదులు, ఎంపీటీసీ కుందారపు యశోద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హిందూస్తాన్ కార్మికులు అదైర్యపడొద్దు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి



**బీబీనగర్, నవంబర్24, (మనం న్యూస్):**హిందూస్తాన్ పరిశ్రమ కార్మికులు ఎవరు అదైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బ్రాహ్మణపల్లి లోని హిందూస్తాన్ పరిశ్రమ లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ అధ్యక్షులుగా ఎన్నికైన ఎండీ చాంద్ ఖాన్ ఇటీవల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ప్రలోబాలకి లొంగి %దీతీం% పార్టీ లో చేరడన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మద్దతు గెలిచి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన విషయాన్ని ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఐ ఎన్ టి యూ సి నుండి చాంద్ ఖాన్ ను సస్పెండ్ చేయడంతో పాటు నూతన నాయకున్ని ఎన్నుకునేందుకు కార్మికులతో త్వరలో సమావేశం అవుతారని తెలిపారు.ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు కార్మికులుఎవరు అధర్య పడద్దని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు.

## అన్నపూర్ణ సేవాసవితి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం



**నల్గొండ నవంబర్ 24 (మనం న్యూస్):** నడికూడా గ్రామం గుర్రంపోడు మండలం నల్లగొండ జిల్లా నందు ఎవరూలేని పిల్లలు లేనటువంటి వయోవృద్ధుడైన కే నరసింహ తండ్రి రామస్వామి గత 13 ఏళ్లగా ఆ గ్రామానికి వలస వచ్చి రచ్చబండ దగ్గర నివాసం ఉంటూ గ్రామస్తుల సహకారంతో భోజనం చేస్తూ ఉంటున్నటువంటి వయోవృద్ధుడికి అనారోగ్య పరిస్థితి ఏర్పడడంతో అదే గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులు మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1 4 5 6 7 కి సమాచారం అందించడంతో జిల్లా సంక్షేమ అధికారిని కేవీ కృష్ణవేణి గారి ఆదేశాల మేరకు వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి గ్రామానికి చేరుకొని సేవా భారతి అంబులెన్స్ లో ఆ వయోవృద్ధుడిని ప్రాథమిక సమాచారం కనుక్కొని ఆరోగ్య పరిస్థితి పూర్తిగా పాలేకపోవడంతో ప్రభుత్వం మెడికల్ కళాశాల కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి భీమనపల్లి శ్రీకాంత్ సునీల్ గ్రామ పెద్దలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై అనుమానం..కొడవలితో దాడి

**అడవిదేవులపల్లి, నవంబర్ 24, (మనం న్యూస్ ):** భార్యపై అనుమానంవల్ల కొడవలితో దాడి చేసిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని ఉల్సాయిపాలెం గ్రామం గిరిజన కుటుంబనికి చెందిన పానుగోతు శిరీష,(27), తన మేనమామ పానుగోతు నాగతో వివాహం జరిగింది. ఆమె అంగన్వాడీ ఆయాగా విధులు నిర్వహిస్తున్నది. తనకి వేరొకరితో అక్రమ సంబందాలు అంటగట్టుతు అనుమానించి వేదిస్తున్నాడని బుధవారం (22-11-2023 )రోజున మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి బయలుదేరగ తన భర్త పథకం ప్రకారం దారి కాచి కొడవలితో దాడి చేసి గొంతు కోసినాడాని, తరువాత జడ కూడా కట్ చేసి పారిపోయినాడు. అదే రోజున పానుగోతు శిరీష స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినది.దీనిపై నిందుతుడిపై కేసు నమోదు చేసిన పోలీస్ లు మిర్యాలగూడ డి.యస్.పి పర్యవేక్షణలో



మిర్యాలగూడ రూరల్ సి.ఐ యం.సత్యనారాయణ సూచనలతో అడవిదేవులపల్లి యస్.ఐ వై.హరిబాబు వారి సిబ్బంది శుక్రవారం నాడు నేరస్తుడు పానుగోతు నాగను పట్టుబడి చేసి అదుపులోకి తీసుకోని అతని వద్దనుండి నేరానికి ఉపయోగించిన కొడవలిని స్వాదినం చేసుకోన్నారు. ఈ సందర్భంగా సి.ఐ సత్యనారాయణ మాట్లాడుతూ పానుగోతు శిరీష కు తన మేనబావ అయిన అదే గామానికి చెందిన పానుగోతు నాగతో సుమారు 8 సం.రాల (కితమ్ వివాహం అయినది. వారికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు సంతానం. ఫిర్యాదురాలు అదేగ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఆయా గా పని చేస్తున్నది. గత కొంతకాలం నుండి నేరస్తుడు అయిన పానుగోతు నాగ తన భార్య అయిన శిరీషను అనుమానిస్తూ వేదిస్తుండంతో తరచూ వారి మధ్య గొడవలు జరుగుచున్నవని అన్నారు.అదే క్రమములో తేదీ. 22-11-2023 రోజున శిరీష తన భర్త మీద కేసు పెట్టడానికి అడవిదేవులపల్లి వచ్చినదని తెలుసుకొని నేరస్తుడు పథకం ప్రకారం ఫిర్యాదిరాలిని చంపాలనే ఉద్దేశ్యంతో అడవిదేవులపల్లి శివారు ఐ గల ESSAR(పెట్రోల్ బంకు దగ్గర దారి కాచి కొడవలితో దాడి చేసి గొంతు కోసిన తరువాత ఆమెను అందవిహీనంగా చేయాలనే ఉద్దేశంతో ఆమె జడ సగం కోసినాడని తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించనందుకు సి.ఐ అడవిదేవులపల్లి యస్.ఐ హరిబాబును మరియు సిబ్బందిని అబినందించారు.

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్‌ను విమర్శించే స్థాయి నిధి కాదు



ఆత్మకూర్(ఎం), నవంబర్ 24 (మనం న్యూస్): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శుక్రవారం గౌడ సంఘం నాయకులు విలేకరుల సమావేశంని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ బిక్షమయ్య గౌడ్ బిక్షతో రాజకీయంగా ఎదిగి అయన పేరు చెప్పుకొని దొడ్డిదారిన సంపాదించి బీసీ నాయకులయిన ఎమ్మెల్యే ఎన్నికల్లో బూడిద బిక్షమయ్య గౌడ్ ను, ఎంపీ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ లను కోమటిరెడ్డి బ్రదర్స్ పక్కన చేరి బీసీలను ఓడించినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అన్నారు. ఈ నెల 27న ఆత్మకూరు మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్‌లో ఆత్మకూరు, గుండాల, మోటకొండూర్, మండలలా గౌడన్నలా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి గౌడన్నలు భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి గౌడ్, ఆత్మకూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, పలువురు మండల గౌడ సంఘం నాయకులు బబ్బురి సుధాకర్, లోడి రాజేందర్ గౌడ్, రంగా సత్యనారాయణ, పంజలా వెంకటేష్, గూడ రవీందర్ గౌడ్, గానగాని మల్లేష్ గౌడ్, బిసం కృష్ణం రాజు, గూడ మధుసూదన్ గౌడ్, సుధాగాని రాందాస్ గౌడ్, సీసా బాలరాజు గౌడ్, ఈరగని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, బత్తిని అయిలయ్య గౌడ్, గూడ నర్సింహా గౌడ్, గడ్డం దశరథ గౌడ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక...



**వలిగొండ, నవంబర్ 24 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ వెల్వర్తి గ్రామశాఖ మాజీ ఉప అధ్యక్షులు కల్కురి మహేష్ తో పాటు 30 మంది యువకులు భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, వెల్వర్థి గ్రామశాఖ అధ్యక్షుడు కలుకురి రాములు, మొగిలిపాక గ్రామశాఖ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్, చేవ్వ వెంకటేష్, మల్లం రాములు, కలుకూరి లక్ష్మయ్య, కల్కూరి నరేష్, చేగురి మచ్చ గిరి, కల్కూరి వెంకటేష్, బుడిగే బాలమల్లేశం, కలుకూరి మచ్చగిరి, కల్కూరి శివ, కల్కూరి ఉదయ్, కలుకూరి లింగస్వామి, కలవల ననవీన్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో కాంగ్రెస్ దే విజయం..!

### - తన వద్దకు ఎవరూ వచ్చిన సేవలు అందిస్తా..!

### - కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ నవంబర్ 24 (మనం న్యూస్):** నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసి ఈ ప్రాంత ప్రజల స్థిరమైన ఆర్థిక జీవనం సాగించేందుకు, పారిశ్రామిక అభివృద్ధికి కారణమైన కాంగ్రెస్ పార్టీనే మిర్యాలగూడలో విజయం సాధిస్తదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని రుద్రారం, లక్ష్మీపురం, ఎర్ర కాలువ తండ, కొత్తపేట, ముల్కలకాల్వ, రాయినిపాలెం, జాలుబాయి తండ, బాలాజీ తండా, అలగడప క్యాంపు, ఆలగడప,సుబ్బారెడ్డి గూడెం, కాల్వపల్లి, కల్వపెల్లి తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మధ్య అవుతుంది అని తెలిపారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ స్కీంలతో పాటు బీఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ నుంచి అవసరమైన సేవలు అందిస్తామన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎలాంటి హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేసిన అధికార పార్టీని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బసవయ్య, వెంకటేష్ తదితరులున్నారు.

## మీడియా సర్టిఫికేషన్ ఆడు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

### - హాజరైన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్ వి కర్ణన్



**నల్గొండ, నవంబర్ 24( మనం న్యూస్):** మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నల్గొండ జిల్లా స్థాయి సమావేశం కమిటీ చైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జి.యం.కోటేశ్వర రావు, కమిటీ సభ్యులు డీపీఆర్ఓ, పి.శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిటీ పనితీరుపై కూలంకషంగా చర్చించడం జరిగినది. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన దరఖాస్తులు, వాటిని పరిశీలించిన విధానం, జారీ చేసిన అనుమతులు,పెయిడ్ న్యూస్ పరిశీలన తదితర అంశాలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసిఎంసి కమిటీ క్రమం తప్పకుండా ప్రతి రోజు పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించి వాటిలోని అంశాలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి అభ్యంతరం లేని వాటికే అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను అనునిత్యం నిర్విరామంగా నిశిత పరిశీలన జరపాలని,, అవసరమైన వాటిని తగిన రీతిలో రికార్డు చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిరేకల్ గడ్డ... కాంగ్రెస్ అడ్డ



**– నీ అయ్యా వంద నోట్ కాదు.. ఓ దొంగ నోట్**

**– మేడి గడ్డ బ్యారేజీ మతి ఉండి కట్టడా.. మందేసి కట్టిండా?**

**– నకిరేకల్ కాంగ్రెస్ ప్రజా భరోసా సభాలో రేవంత్ రెడ్డి**



**నకిరేకల్, నవంబర్ 24,(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ స్టార్ కాంపైన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ప్రజా భరోసాలో పాల్గొన్నారు.ప్రజా భరోసా సభకు జనం పోటెత్తారు,ఎక్కడ చూసినా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. పాటలు, కోలాటాల నృత్యాలతో, ర్యాలీలతో సభా ప్రాంగణం కన్నులు పండుగ సాగింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడు తూ...కేసిఆర్ దుర్మార్గపు కుటుంబ పాలనకు చమర గీతం పాడాలి అని కోరారు.వేముల వీరేశాన్ని భారీ మెజారిటీతో గెలిపించి, బిఆర్ఎస్ పార్టీని గద్దెదించాలని కోరారు. ముందుగా అనుకున్న షెడ్యూల్ కు రెండు గంటల ఆలస్యంగా వచ్చిన రేవంత్ రెడ్డిని చూడాగానే కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కేటీఆర్ నువ్వు చెప్పినట్టుగానే నీ అయ్యా వందరూపాల నోటు కాదు... దొంగ నోటు రా అంటూ రేవంత్ రెడ్డి ఘటూ విమర్శలు చేశారు. ఇసుక మీద మేడిగడ్డ మ్యారేజ్ మతి ఉండి కట్టాడా... మందేసి కట్టాడా? తెలపాలన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ గడ్డ అనీ, రాబోయే ఎన్నికల్లో 12 సీట్లు గెలవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి పార్టీ ఫిరాయించిన 12 మందిని అసెంబ్లీ గేటు తాకనిచ్చే ప్రసక్తే లేదని అన్నారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. నమ్ముకున్న వారిని నట్టేట ముంచిన అభ్యర్థు లను బుద్ధి చెప్పాలని కోరారు.ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తే, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పేరు వస్తుందని నిలిపివేశారని మండిపడ్డారు. కేసిఆర్ బక్కోడు కాదని, లక్షల కోట్లు బుక్కినోడు అని విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసే అత్యధికంగా నల్గొండ జిల్లా యువత ఉండేది అన్నారు. ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి కేసీఆర్ ఉద్యోగాన్ని ఊడగొట్టి, నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలుస్థామని ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశాన్ని 40 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 80 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. కేటీఆర్ ఒక బచ్చా గాథని,24 గంటల కరెంటు ఎక్కడ రావట్లేదు అని, దమ్ము ంటే రుజువు చేయాలని ఆరోపించారు. తెలంగాణ ప్రభు త్వంలో కల్వకుంట్ల కుటుంబానికి ఉద్యోగాలు తప్ప, యువతి, యువకులకు ఉద్యోగాలు రాలేదని ఆరోపిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 15 తారీఖు నుండి వరి ధాన్యానికి 2700 కింటాకు ధర పెట్టి కొనుగోలు చేస్తామని తెలిపారు. కేసిఆర్ డబ్బులు సంచులతో ఇక్కడ ఉన్న వ్యక్తుల ఓట్లు కొనుగోలు చేసి గెలుద్దమని చూస్తారు కానీ, అడబ్బులు తీసుకోని,కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.వేముల వీరేశం, కోమటిరెడ్డి బ్రదర్స్ త్రిమూర్తు లుగా పనిచేసి, మీ అందరికీ అండగా ఉంటామని, రాబోయే ఈ 5 సంవత్సరాలు మీకు సేవ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల గురించి వివరంగా చెప్పారు. దశాబ్దాల క్రితం నీళ్లు, నిధులు, నియామకాల కోసం వందలాది నిరుద్యోగ యువత ప్రాణ త్యాగం చేశారు కానీ యువతి, యువకులకు ఉద్యోగాలు రాలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.నకిరేకల్ నియోజకవర్గంలో నవంబర్ 30 వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి డిపాజిట్లు కూడా రానివ్వకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య,జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకుల దుబ్బాక నరసింహ రెడ్డి,చెనగాని దయాకర్, పటేల్ రమేష్ రెడ్డి,దైదరవీందర్, కొండేటి మల్లయ్య, చామల శ్రీనివాస్, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, కౌన్సిల ర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు

**-ఆర్థిక వేత్త దేవ భక్తుని పాపారావు**



**నల్గొండ నవంబర్ 24 (మనం న్యూస్):** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రముఖ ఆర్థిక రంగ నిపుణులు విశ్లేషకులు దేవ భక్తుని పాపారావు ముఖ్య అతిథిగా విచ్చేసి దేశంలో నెలకొన్న ఉద్యోగ ఉపాధి స్థితిగతులపై విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు నానాటికి మృగ్యమవుతున్నాయని, విద్యావంతుల్లో ఉద్యోగిత నైపుణ్యాలు సైతం కొరవడటం ఒక విపత్కర పరిణామం అన్నారు. ప్రస్తుతం దేశంలో ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఉన్నత విద్య నైపుణ్య అభివృద్ధికి దృష్టి సారించాలని సూచించారు. దేశం సైతం సేవా రంగంతో పాటు నానాటికి కనుమరుగవుతున్న ఉత్పత్తి రంగంలో దృష్టి సారించడం ఉపాధికి బాటలు వేస్తుందన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాల్లో పెట్టుబడులు రావాలంటే ప్రజల కొనుగోలు శక్తి ఆదాయాలు పెరుగుదలకు సహ సంబంధాల రీత్యా వీటిపై అవగాహనతో ప్రభుత్వ విధానాల రూపకల్పన జరగాలన్నారు. యువకులు ఆవిష్కరణల వైపు దృష్టి సారించి పారిశ్రామిక వ్యవసాయ రంగాల్లో ఉపాధి అవకాశాల ను మెరుగుపరచాలన్నారు. నేడు కృత్రిమ మేధా కారణంగా ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనున్న రీత్యా యువత అప్రమత్తమై సాంకేతికతను పురోభివృద్ధికి ఉపయోగించగలిగే నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమములో ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, విద్యావేత్త శ్రీ మారం గోపాల్ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె అంజిరెడ్డి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా ప్రశాంతి. డా మారం వెంకట రమణారెడ్డి, డా పండరయ్య ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**భువనగిరి, నవంబర్ 24 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండలం సంబంధించి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బు శ్రీనివాస్‌గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లంకి పూజిత, ఎన్ఎస్ యుఐ మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య జిల్లా కార్యదర్శి బెల్దే శ్రీనివాస్ గుప్తా, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్, బోధన్ పోచంపల్లి మండలం ఇంద్రాల గ్రామ మాజీ సర్పంచ్ తింగరికారి వెంకటేష్, పెద్ద ఎత్తున వలిగొండ పోచంపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు శు క్రవారం బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు మన ముఖ్య మంత్రి కేసీఆర్ చేస్తున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని, అప్పుడు గవర్నమెంట్‌లో మంత్రి పదవి ఉన్న డిప్యూ టీ స్పీకర్ పదవిని వదులుకొని 2001 లో తెలంగా ణ ఉద్యమాన్ని చేపట్టిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా భువనగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యం గా శుక్రవారం భువనగిరి పట్టణంలోని మసీదులలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటే శ్వర్ రెడ్డి నమాజు చేసి ముస్లింల ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**యాదగిరిగుట్ట,నవంబర్ 24 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పిసిసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. యాదగిరిగుట్ట సైదాపురంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి మున్సి పల్ చైర్మన్ ఎరుకల సుధా హేందర్ గౌడ్ కు పార్టీ కండువా తప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత కొద్ది నెలలుగా మున్సి పల్ చైర్మన్‌ను ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కై తనపై అవిశ్వాసం పెట్టి ఇబ్బందులకు గురి చేశా రని,అభివృద్ధి కార్యక్రమాలలో సైతం ఇబ్బందులకు గురి చేస్తు న్నారనిఈ విషయాన్ని పార్టీ దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లిన పార్టీ ఐకమాండ్ సమన్వయం చేయకపోవడంతో పార్టీ సభ్య త్వానికి రాజీనామా చేయడం జరిగిందని అన్నారు. మదర్ డైరీ డైరెక్టర్ కళ్ళేపల్లి శ్రీశైలం ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కీసరి బాలరాజు గౌడ్, లాయర్ సూద గాని శ్రీహరి గౌడ్, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, సుదగాని గోపా ల్, సూదగాని నరసింహ, సుదగాని సత్యనారాయణ, తదిత రులు పార్టీలో చేరారు.

# కెసిఆర్ కుటుంబ సభ్యుల నౌకరి తీసేస్తేనే...రెండు లక్షల నిరుద్యోగులకు నౌకర్లు వస్తాయి: రేవంత్‌రెడ్డి

**– రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేస్తాం:కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి**

**–ప్రజా ఆశీర్వాదమే కాంగ్రెస్‌కు బలం:బీర్ల ఐలయ్య**





**యాదగిరిగుట్ట, నవంబర్ 24 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్రం కోసం సబ్బండ వర్గాలు పోరాటం చేశాయని, తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబమే బాగుపడదని కెసిఆర్ కుటుంబంలోనే నాలుగు నుండి ఐదు ఉద్యోగాలు ఉన్నాయని కెసిఆర్ కుటుంబ ఒక్క నౌకలను తీసేస్తేనే రాష్ట్రంలో రెండు లక్షల నౌకర్లు వస్తాయని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 60 వేల కోట్ల రూపాయల మిలుగు బడ్జెట్ తో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కెసిఆర్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలలో ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పులను ప్రజలపై భారం మోపిందని ప్రతి ఒక్క వ్యక్తి పైన 1,50,000 అప్పు ఉన్నదని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. అవినీతిలో నెంబర్వన్ రాష్ట్రంగా తెలంగాణ తయారయిందని అన్నారు. 30 లక్షల నిరుద్యోగులు తలుచుకుంటే కేసీఆర్ గద్దతించడం పెద్ద లెక్కైనా కాదని అన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులు విద్యావంతులు యువకులు తెలంగాణ ఉద్యమ నాయకులు రాజకీయవేత్తలు ఆలోచించాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనికోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కెసిఆర్ కు డబల్ బెడ్ రూమ్ ను చంచల్ గూడా జైల్లో లో కట్టిస్తామని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే, అక్రమ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని వారిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను 30000 ఓట్ల పైచిలుకతో గెలిపించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన నాటి నుండే అమలు చేస్తుందని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, కౌలు రైతుకు రైతుబంధు అమలు చేస్తామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, పెన్షన్ 4వేలు వికలాంగులకు 5వేలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి గృహ జ్యోతి కింద రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు 5, విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్, పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 కు 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు. యాదాద్రి దేవస్థానాన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. యాదాద్రి కొండపైకి ఆటోలను పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని, నష్టపోయిన బాధితులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని అన్నారు. యాదాద్రి భువనగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రాజరిక నియంతృత్వ కుటుంబ పాలన సాగిస్తున్నారని వారికి ప్రజలు వీఆర్ఎస్ ఇవ్వాలని అన్నారు. గ్రూప్ వన్ గ్రూప్ టూ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించలేని అసమర్ధ పాలకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులని విమర్శించారు. యువకులు నిరుద్యోగులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఒక్క అవకాశం కల్పించండి ఆలేరు నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పది సంవత్సరాలలో ఎమ్మెల్యే చేయని పనులను చేసి చూపిస్తానని బడుగు బలహీన వర్గాలకు చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలను వేడుకుంటున్నానని అన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ సభ జయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. మండల గ్రామాల నుండి భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, బంద్రు శోభారాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అండె సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రావాలి కేసీఆర్ పోవాలి



**తిరుమలగిరి, నవంబర్24(మనం న్యూస్)ః** ఇందిరమ్మ రాజ్యం రావాలి కేసీఆర్ పోవాలని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజాదుషిడికి మరిగిన కేసీఆర్ పాలన పోవాలని కాంగ్రెస్ పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమర శంఖారావసభ నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను మార్చి గ్రామములో కుంభకర్ణుల ఉంటున్నాడని చెప్పారు. అమరుల త్యాగాలతో తెలంగాణ తెచ్చుకుందామని తెచ్చుకున్న తెలంగాణను నిరుద్యోగులకు ఉద్యోగులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆయన కుటుంభంలో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. చివరికి అతను మనవన్ని కూడా మంత్రి చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. తుంగతుర్తి ప్రాంతంలో మంత్రి జగదీష్‌రెడ్డి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఇసుక దోపిడి భూమాపియాకు పాల్పడుతున్నారని వారిని ఇంటికి సాగనంపాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలు, కిరణ్‌కుమార్‌రెడ్డి, అద్దంకి దయాకర్, సంకేపల్లి సుధీర్‌రెడ్డి, బాలలక్ష్మి, అబ్జర్వర్ నారాయణస్వామి, శ్రీనివాస్, వై. నరేష్, రాదా, అంబేద్కర్, లక్ష్మయ్య, సుంకరి జనార్ధన్,బత్తుల శ్రీను, తిరుమాని యాదగిరి, లక్ష్మయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాళేశ్వరం, ఎస్సారెస్పీ నీళ్లను మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే

- కోదాడ ప్రజలు బొల్లం విజయానికి మలుపు
- 33 సంవత్సరాల రాజకీయ జీవితంలో చందర్‌రావు సంపాదించింది
- చెరువులు, లూటీలు, పిచ్చి సారా అమ్మటం, లాడ్జీలను నడపడం



**కోదాడ, నవంబర్2(మనం న్యూస్)ః** కాళేశ్వరం, ఎస్సారెస్పీ నీళ్లను మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గత 55 సంవత్సరాలుగా కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పరిపాలించాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుంచి జరిగిన అభివృద్ధి అంతకముందు 55 సంవత్సరాలు ఎందుకు జరగలేదన్నారు. ఈప్రభుత్వాలు ప్రజలను కేవలం జండాలు మోసే కూలీలగానే చూశాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు రైతులకు ఉపయోగపడే పథకాలు ఎన్నో వచ్చాయని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు రైతులకు ఉపయోగపడే పథకాలు ఎన్నో వచ్చాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పథకాలు లేని ఇల్లు లేదని ఈసందర్భంగా గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే ఐదు సంవత్సరాలలో కోదాడ పట్టణాన్ని హైదరాబాద్‌ను తలపించేలా తీర్చిదిద్దుతామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే కోదాడ నియోజకవర్గంలో 9000 ఇండ్లను గృహలక్ష్మి పథకం కింద ఇవ్వబోతునమని తెలిపారు. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో కేసీఆర్‌ని కోదాడ నియోజకవర్గంలో తనను గెలిపించాలని కోరారు.


## లిక్కర్ వ్యాపారుల ఇష్టారాజ్యం..!

**–రూల్స్ బ్రేక్ చేసి కస్టమర్లకు అధిక మొత్తంలో లిక్కర్ విక్రయిస్తున్న వైన్స్ వ్యాపారులు..!**

**–ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి 42 రోజులు దాటింది..!**

**– 52 రోజుల్లో 45,642 కాటన్ల లిక్కర్, 61,737 కేసుల బీర్ల విక్రయించినట్లు వెల్లడించిన అధికారులు..!**

**–భారీగా లిక్కర్ డంప్ ఉన్నట్లు అరోపణలు..!**



**మిర్యాలగూడ నవంబర్ 24 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైన్స్ వ్యాపారులు ఎక్సైజ్ రూల్స్ ను తుంగలో తొక్కి కస్టమర్లకు అధిక మొత్తంలో లిక్కర్, బీర్లను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ నెల 23వ తేదీన పట్టణంలోని ఓ వైన్స్ నుంచి ఓ బస్తాల్లో లిక్కర్‌ను తీసుకెళ్లడం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. లిక్కర్, బీర్లు కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్ కు బిల్ ఇవ్వాలన్న రూల్ ఉన్న వైన్స్ వ్యాపారులు ఏనాడు అమలు చేసింది లేదు. ఎక్సైజ్ ఆఫీసర్లు సైతం కస్టమర్లకు రశీదు ఇచ్చే విషయమై పట్టించుకున్నది లేదు. ఇదే అదునుగా వైన్స్ వ్యాపారులు లిక్కర్ స్టాక్, సేల్స్ రికార్డులను తారుమారు చేసి తమ పరిధిలో ఉన్న బెల్టు షాపులకు, ఎన్నికల సమయాల్లోను గుట్టుగా అడ్డగోలుగా లిక్కర్ సప్లై చేస్తుంటారనేది బహిరంగ రహస్యం. సాధారణ రోజుల్లో 50 నుంచి 60 శాతం లిక్కర్ బెల్ట్ షాపులోనే సేల్ అవుతున్నట్లు సమాచారం.

**1.3 లక్షల కాటన్ల లిక్కర్, బీర్ల సేల్స్..!**

మిర్యాలగూడ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో మిర్యాలగూడ పట్టణం, మండలం సహా, వేములపల్లి, దామరచర్ల, మాడుగులపల్లి, అడవిదేవులపల్లి లో కలిపి మొత్తం 26 వైన్స్ లు, టౌన్ లో ఆరు బార్లు ఉన్నాయని ఆఫీసర్లు తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈనెల 21వ తేదీ వరకు ఇక్కడి వైన్స్ ల ద్వారా 45, 642 కాటన్ల లిక్కర్, 61,637 కాటన్ల బీర్లు (1,07379) సేల్ అయినట్లు అధికారులు వెల్లడించారు. అయితే గతనెల అక్టోబర్ 10వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలై ఈ నెల 21వ తేదీ నాటికి 42 రోజు లు దాటింది. ఈ నేపథ్యంలో అనధికారికంగా నిర్వహించే బెల్ట్ షాపులను మూసివేసింది తెలిసిందే. ఈ తరుణంలోనూ సదరు లోకల్ వైన్స్ వ్యాపారులు సాధారణ రోజుల మాదిరిగానే లిక్కర్ సేల్స్ చూపించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**నిత్యం 49,254 వేల మందికి పైగా లిక్కర్ సేవించింద్రా...గుట్టుగా స్టాక్ డంప్ చేసింద్రా..?**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 2,31,391 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 113,911 మంది పురుష ఓటర్లు ఉన్నారు. స్థానికేతరులు లోకల్‌కు వచ్చి తాగే వారిని కలుపుకుంటే 1.35 లక్షల మంది మద్యం సేవిస్తున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. అక్టోబర్ నుంచి ఈ నెల 21వ తేదీ వరకు (5,47,707 ఫుల్ బాటిల్స్) 7,40,844 బీర్లు) అమ్మినట్లు లోకల్ ఎక్సైజ్ అధికారులు వెల్లడించిన గణాంకాలను బట్టి తెలుస్తోంది. సగటున 2 బీర్లు, 4 క్వార్టర్లను నిత్యం 49,254 మంది 52 రోజుల పాటు 25.61 లక్షల మంది సేవించినట్లు లిక్కర్ సేల్స్ గణాంకాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఈ లెక్కన నిత్యం 40శాతం మంది లోకల్, 18.7 శాతం మందికి పైగా నాన్ లోకల్ ప్రజలు 58.7 శాతం మంది, ఈ లిక్కర్‌ను సేవించారా లేక అక్రమంగా గుట్టుగా డంప్ చేసింద్రా అనేది సేల్స్ బిల్లులను పరిశీలిస్తే లిక్కర్ విక్రయ బాగోతం బయటపడనుంది. ఉన్న ఓటర్లలో సగానికి మందికి పైగా కనీసం రెండు బీర్లు, నాలుగు క్వార్టర్లను రెగ్యులర్ గా తీసుకుంటున్నట్టు ఉన్న లెక్కలు మద్యం అక్రమ విక్రయాలకు నిదర్శనంగా కనిపిస్తోంది.

**కేసుల నమోదు..!**

రూల్స్ కు విరుద్ధంగా తరలిస్తున్న లిక్కర్‌ను పట్టుకొని మొత్తం 242 కేసులు నమోదు చేసి 78 మందిని అరెస్ట్ చేసి 6 వెహికిల్స్‌ను సీజ్ చేసినట్లు లోకల్ ఎక్సైజ్ వెల్లడించారు. నిబంధనల ప్రకారమే మద్యం విక్రయాలు సాగుతున్నాయని చెప్పారు.

# భారతదేశ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**- విజ్ఞానాన్ని అందించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తాయి**

**- రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ గ్రంథాలయాలకు సహాయ సహకారాలు అందిస్తుంది**

**నల్గొండ -నవంబర్ 24 (మనం ప్రతినిధి )**

1918 సంవత్సరంలో భారత జాతీయ వైజ్ఞానిక మంత్రిత్వ శాఖ వారు జాతీయ గ్రంథాలయ సదస్సును లాహోర్ నందు నిర్వహించారు. అప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో గ్రంథాలయ ఉద్యమం మహోధృతంగా జరుగుతున్నది. దాదాపు ఈ సమయానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో వందల సంఖ్య లో గ్రంథాల యాలు భాషా నిలయాల పేర ఏర్పాటు చేయబడినవి. ఈ తెలుగు రాష్ట్రాల నుండి గ్రంథ పాలకులు, గ్రంథాలయ ఉద్యమకారులు పాల్గొనదలిచారు కానీ బ్రిటిష్ ప్రభుత్వం వారు అనుమతించలేదు. ఆ మరుసటి సంవత్సరం 1919లో మద్రాస్ లోని గోకలే హాల్ నందు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గారు రెండు రోజులపాటు నవంబర్ 14 15 తేదీలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బరోడా సంస్థానం నుండి కుడాల్కర్ అనే గ్రంథాలయ అధికారి అధ్యక్షులుగా వ్యవహరించారు. గ్రంథాలయ నిర్వహణ అధికారులు, గ్రంథాలయ కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..1968లో భారత ప్రభుత్వం శ్రీ చక్రవర్తి గారి అభ్యర్థన మేరకు గ్రంథాలయాల కు జాతీయ వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించి తెలుగువారు విజయవంతంగా నిర్వహించిన తొలి జాతీయ సదస్సు జరిగిన తేదీ ల నే జాతీయ గ్రంథాలయ వారోత్సవంగా ప్రకటించడం జరిగింది.

అసలు ఈ గ్రంథాలయ వారోత్సవాలు (వారం రోజులపాటు) నవంబర్ 14 నుండి 20వ తారీకు వరకు అన్ని పౌర, అకాడమిక్, స్పెషల్ గ్రంథాలయాలలో ఘనంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారు.అసలు ఈ వారం రోజులపాటు గ్రంథాలయలలో ఏమేమి కార్యక్రమాలు నిర్వహిస్తారు అనే విషయాలను చర్చించినట్లైతే ముఖ్యంగా గ్రంథాలయాలలో ఉన్న నూతన పుస్తకాలను, ప్రాముఖ్యత గల పుస్తకాలు, ఎక్కువగా చదివే పుస్తకాలను ప్రదర్శనను నిర్వహించి ఆబాల గోపాలాన్ని, విద్యార్థులను, పెద్దలను, మహిళలను గ్రంథాలయాలకు ఆకర్షించే ప్రయత్నం చేస్తారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, కవితల పోటీలు, వక్తృత్వ పోటీలు, బుక్ రివ్యూ స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి చదువరులను ఎక్కువగా ఈ వారోత్సవాల లో భాగం అయ్యే ప్రయత్నం చేస్తారు. అవసరమైతే విద్యార్థులను, పెద్దలను ఆకర్షించే ప్రయత్నం చేసేందుకు వివిధ విన్నుతన కార్యక్రమాలు (బుక్ హంట్, బుక్ రివ్యూస్, నూతన పుస్తక రచయితలచే సంభాషణ, కవిత్వం ఏ విధంగా రాయాలి, రచన ఏవిధంగా చేయాలి, నాయకుడిగా ఏ విధంగా ఎదగాలి, పోటీ పరీక్షలకు ఏవిధంగా చదవాలి మొదలగు) నిర్వహించి గ్రంథాలయం పై పుస్తకాలపై, పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలి.ఏ గ్రంథాలయమైన నాలుగు కాలాలపాటు వెలుగొందాలంటే

ఆ గ్రంథాలయంలో సరియైన పుస్తక సంపద ఉన్నదా, ఉన్న పుస్తక సంపద ప్రస్తుత చదువురులకు ఉపయోగపడుతున్నదా, గ్రంథాలయానికి ఆర్థిక వనరులు



సమతుల్యంగా ఉన్నవా, గ్రంథాలయలలో సేవలు అందించే గ్రంథ పాలకులు ఉన్నారా, గ్రంథాలయ భవనాలు సరిగా ఉన్నవా, మౌళిక వసతులు అన్ని సమపాళ్లల్లో ఉన్నప్పుడు మాత్రమే గ్రంథాలయాలు



చదువరులకు సేవలందిస్తాయి.

పుస్తకాల గురించి చర్చకు వచ్చినట్లయితే దేశవ్యాప్తంగా ఉన్న పౌర గ్రంథాలయాలలో ఆ ప్రాంత పరిసర జనాభా కనుగుణంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడలేవు అనేది వాస్తవం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక, కేరళ ఈశాన్య రాష్ట్రాలలో మిజోరం ఉత్తరాది రాష్ట్రాలలో ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలలో ఉన్న పుస్తక సంపద ప్రస్తుత చదువరులకు కనుగుణంగా ఉన్నది. తమిళనాడు, కేరళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రంలో పుస్తక సంపద బాగా ఉన్నప్పటికిని అది ప్రస్తుత చదువరుల అవసరాలకు అనుగుణంగా లేదని ఒకటి రెండు రాష్ట్రాల్లో మాత్రమే బాగా ఉన్నాయని సర్వేలు చెప్తున్నా యి.

ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు పుస్తక సంపద పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు చానా తక్కువగా అందుబాటులో ఉన్నాయి కానీ ఇక్కడ చదువరులు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలకు మాత్రమే ఆదరణ ఉన్నది..

పౌర గ్రంథాలయాలు అన్ని రకాల చదువరులు (పిల్లలు, మహిళలు ,పెద్దలు) ఉపయోగించుకోవాలి కానీ ప్రస్తుతం పౌర గ్రంథాలయాల్లో ఎక్కువ భాగం పోటీ పరీక్షలు సంబంధించిన చదువరులు మాత్రమే ఎక్కువగా ఉపయోగించు కుంటున్న సందర్భంగా దానికి అనేక కారణాలు కావచ్చు.. మహిళలకు, పిల్లలకు అన్నీ మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో ఉన్న గ్రంథాలయాలలో వారికి సంబంధించిన విభాగాలు లేకపోవడం, ఒకవేళ ఉన్న వారికి సంబంధించిన పుస్తక సంపద (మహిళలకు - అల్లికలు, కుటీర పరిశ్రమలకు, వంటలు, డిజైనింగ్ సంబంధించిన పుస్తకాలు, పిల్లలకు - చిన్నపిల్లలకు సంబంధించి బొమ్మల పుస్తకాలు, ఆటల పుస్తకాలు, డ్రాయింగ్ , ఆట వస్తువులు, చిన్న చిన్న కథల పుస్తకాలు) అందుబాటులో లేవు..ప్రస్తుతం సమాజం సమాచార సాంకేతిక రంగం అన్ని రంగాలపై ప్రభావితం చూపిస్తున్నది . అదేవిధంగా ప్రస్తుతం విద్యార్థులు ఎక్కువగా పుస్తకాల కంటే ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు (అది కాలయాపన కోసమా లేక చదువుల కోసమో గాని)... పుస్తకాలను విద్యార్థులకు చదివే అలవాటు, తల్లిదండ్రుల ద్వారా కానీ , విద్యార్థుల ద్వారా కానీ, పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా, గ్రంథాలయాల ద్వారా అలవర్చుకొని జ్ఞానాన్ని సముపార్జించుకుని ఉన్నత విలువలు గల పౌరులుగా పుస్తకాలు తీర్చిదిద్దుతాయి...విద్యార్థులను పుస్తక ప్రదర్శనలకు, నూతన పుస్తక పరిచయ కార్యక్రమాలకు, పుస్తక రివ్యూ కార్యక్రమాలకు, గ్రంథాలయాలకు తల్లితండ్రులు కానీ ఉపాధ్యాయులు కానీ తీసుకువెళ్లి పుస్తక పఠన రుచిని కలిగించాలి..

ఇక భవనాలు ఫర్నిచర్ విషయాలలో చర్చించినట్లయితే ఉత్తరాది రాష్ట్రాలతో (ఢిల్లీ పంజాబ్ తప్ప) పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు చక్కటి భవన సముదాయము ఫర్నిచర్ కలిగి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో నూతన భవనాలు నిర్మించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూతన భవనాలు నిర్మించిన దాఖలాలు లేవు.. ఒకప్పుడు యువకుల చేతిలో గడియారం పుస్తకం ఉండేవి అవి గౌరవంగా గొప్పగా భావించేవారు నేడు మొబైల్ ఫోన్, పామ్ టాప్ లు గొప్పగా భావిస్తున్నారు. పుస్తకాలు చదవడం అనేది సాహిత్య పరిచయానికి, ఆట పాటల కోసమో కాలక్షేపానికో, కాదు పఠన ప్రభావం వలన విద్యార్థుల మానసిక పరిధి విస్తరిస్తుంది అని రకరకాల పరిశోధనలు నిరూపించాయి. పుస్తకాలు చదివే విద్యార్థుల ఆలోచనలు, మానసిక ప్రవర్తన, విద్యార్థుల ఎదుగుదల పుస్తకాలు చదవని విద్యార్థులతో పోల్చుకుంటే మెరుగుగా ఉంటాయి. మార్గ సర్వే 2022-23 ప్రకారం అత్యధికంగా పుస్తక పఠనం చేసే దేశాలలో భారతదేశం ముందు ఉన్నప్పటికిని జనాభాతో పోలిస్తే ఇంక ను పుస్తక పఠనం విద్యార్థులలో యువకులలో పెరగవలసిన అవసరం ఉన్నది దాని కనుగునంగా ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామాలలో, కళాశాలలో విద్యార్థులకు గ్రంథాలయాలు అందుబాటులో ఉంచాలి సబ్జెక్టుకు సంబంధించిన పుస్తకాలే కాకుండా సమాజ శాస్త్రాలకు సంబంధించిన, విలువలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. వాటిని ఉపయోగించుకునే విధంగా విద్యార్థులను ప్రేరేపించాలి.. అంతేకాకుండా గ్రంథాలయాలకు సంబంధించిన బడ్జెట్ లు కానీ, మౌలిక వసతులు గాని, పుస్తక సంపద కానీ, గ్రంథ పాలకులు కానీ ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఏర్పాటు చేయాలి... పుస్తకాలు తరతరాల వారదులు జ్ఞానాన్ని పంచే నిధులు అక్షరాలను తనను లెక్కించుకొని అందంగా దాచుకున్న బంగారు గనులు పుస్తకాలు ఆ గనుల కేంద్రాలు గ్రంథాలయాలు.... సకల విద్యలు నేర్పేది గురువు, సమాజ జ్ఞానం నేర్పేది తల్లిదండ్రులు, స్నేహితులు కానీ కానీ ఈ చరాచర జగత్తులో ఆది నుండి అంతం వరకు అణువణువు తెలుసుకునే ఏకైక మార్గం ఆ పుస్తకాలు కొలువై ఉన్న గ్రంథాలయమే..

గ్రంథ పాలకుల విషయాలకు వచ్చినట్లయితే కేరళ, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలలో తప్పితే గ్రంథ పాలకుల నియామకం కానీ, ఉన్న గ్రంథ పాలకుల సామర్థ్యం కాని అథమ స్థానంలో ఉన్నాయని.... పుస్తకాలు ఉపయోగించుకునేటువంటి వారిలో అత్యధికం గా ఢిల్లీ,కేరళ, తమిళనాడు, కర్ణాటక ,ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా, మిజోరాం, తెలంగాణ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

వివిధ రాష్ట్రాలలో గ్రంథాలయ పన్ను ద్వారా పౌర గ్రంథాలయాలకు ఆర్థిక వనరులు లభ్యమవుతున్నాయి. రాజా రామ్ మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ గత ఐదు దశాబ్దాలుగా భారతదేశంలో ఉన్న పౌర గ్రంథాలయాలకు ఆర్థిక వనరులు, పుస్తకాల కొనుగోలు, భవన నిర్మాణాలకు, మౌలిక వసతులకు, గ్రంథ పాలకులకు సెమినార్లు, తర్ఫీదు కార్యక్రమాలు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నది.

ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ లైబ్రరీ అసోసియేషన్ వారు (IFLA), యునెస్కో లైబ్రరీ మేనిఫెస్టో 1949, 1994, 2021-22 ప్రకారం తొలుత 5000 జనాభాకు ఒక గ్రంథాలయం, రెండువేల జనాభాకు ఒక గ్రంథాలయం, వెయ్యి జనాభాకు గ్రంథాలయం ఏర్పాటు చేయాలి అనే నియమం ఉన్నప్పటికీ అనేక కారణాల వల్ల గ్రంథాలయా లు ఏర్పాటు చేయడం జరిగలేదు. రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ వారి ప్రకారం దాదాపు 50 వేల పౌర గ్రంథాలయాలుదేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబడ్డవి. మార్గ్ సర్వే ప్రకారం 70 817 పౌర గ్రంథాలయాలు గ్రామీణ ప్రాంతాలలో, 45 80 పౌర గ్రంథాలయాలు పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేయబడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 115 00 జనాభాకు ఒక గ్రంథాల యం, 80,000 పట్టణ జనాభాకు ఒక గ్రంథాలయం ప్రస్తుతం సేవలు అందిస్తున్నాయన్నమాట. గ్రంథాలయాలలో మౌలిక వసతుల కల్పనలో ఉత్తరాది రాష్ట్రాలలో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, దక్షిణాది రాష్ట్రాలలో కేరళ, కర్ణాటక రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని మార్గ్ సర్వే చెబుతున్నది. ఇప్పటికినీ రాజా రామ్మోహన్ లైబ్రరీ ఫౌండేషన్ వారు వివిధ రాష్ట్రాల పౌర గ్రంథాలయాలకు భవనాల కొరకు, మౌలిక వసతుల కొరకు, నూతన పుస్తకాల ఖరీదు కొరకు, సెమినార్ల కొరకు, గ్రంథ పాలకులు తర్ఫీదు కొరకు మ్యాచింగ్ గ్రాంట్ లను నాన్ మ్యాచింగ్ గ్రాంట్ లను ఇచ్చేందుకు అంగీకారం తెలిపినప్పటికిని అనేక రాష్ట్రాలు సహకారం కొరకు అప్లై చేయకపోవడం ఇబ్బందికరమైన విషయం.

ఇక గ్రంథపాలకుల సమస్యలు పరిశీలిస్తే అనేక రాష్ట్రాలలో గ్రంథ పాలకుల సంఖ్య చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు, ఉన్నవారు కూడా ఒక గ్రంథ పాలకుడు నాలుగైదు గ్రంథాలయాలను నిర్వహించవలసి వస్తుంది. ఒకవేళ గ్రంథపాలకుడు ఉన్న తాత్కాలిక ప్రాతిపదికనో, ఒప్పంద పద్ధతి ప్రకారమో, అర్హత లేని గ్రంథపాలకులు ద్వారా గ్రంథాలయ నిర్వహణ చేపడుతున్నారు. దీనివల్ల నాణ్యమైన సమాచారాన్ని సరైన పాఠకుడికి సరైన సమయంలో అందించడంలో పౌర గ్రంథాలయాలు విఫలమవుతున్నాయి.

అలానే భారత జాతీయ ప్రభుత్వం రాష్ట్రాలలో ఉన్న అన్ని పౌర కేంద్ర గ్రంథాలయాలను డిజిటల్ చేసి జాతీయ గ్రంథాలయాలతో అనుసంధానం చేస్తాము ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ వ్యాసాన్ని రాసించి రచించింది డాక్టర్ సుంకరి రాజారామ్ ,ఇలా గ్రంథాలయాల ఉన్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి అదేవిధంగా ఈ గ్రంథాలయాల ద్వారా నాణ్యమైన సమాచారాన్ని చదువరులకు అందించే ప్రయత్నం చేయాలని ఆశిద్దాం.డాక్టర్. సుంకరి. రాజా రామ్,సహాయ ఆచార్యులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ

సెల్ :7799910222.